




నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ములుగు

21 నుంచి 24 వరకు

మేడారం మహాజాతర


గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com

లక్షలమంది ఎదురు చూడంగా...

కొలువుదీరిన సారలమ్మ







- నేడు గద్దెల చెంతకు సమ్మక్క
- ఆద్యంతం అలరించిన ఆదివాసీ సాంస్కృతీసాంప్రదాయాలు, నృత్యాలు
- జన సందోహంగా మారిన జంపన్న వాగు

మేడారంలో కొలువుతీరిన సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి/గోవిందరావుపేట

లక్షలాది ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన మహత్తర ఘట్టం సారలమ్మ రాక బుధవారం రాత్రి 10:05నిముషాలకు మేడారం గద్దెల వద్ద కొలువుదీరింది. ఆద్యంతం ఆదివాసీ సాంస్కృతీ,సాంప్రదాయాల నడుమ, ఆదివాసీ నృత్యాలతో ఘనంగా స్వాగంతం పలికారు. వనదేవత సారలమ్మను వడ్డే కాక సారయ్య, ఇతర వడ్డెలు బుధవారం సాయంత్రం 4.00 గంటలకు కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయంలో ఆదివాసీ ఆచార, వ్యవహారాలు, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి సారలమ్మను తీసుకువచ్చారు. అలాగే గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో రాత్రి బస చేసి బుధవారం ఉదయం తిరిగి కాలినడకన పెనక వంశీయులు వడ్డెలు పగిడె రూపంలో వున్న సమ్మక్క భర్త పగిడిద్దరాజును తీసుకొచ్చారు. అలాగే ఏటూర్‌నాగారం మండలం కొండాయి నుండి వడ్డేలు గో వింద రాజులును పగిడె రూపంలో పూజలు నిర్వహించి మేడారం గద్దెల వద్దకు తీసుకొచ్చి ప్రతిష్టించారు. దీంతో మేడారంలో తొలి ఘట్టం ముగిసంది. నేడు సాయంత్రం చిలుకలగుట్ట నుండి ప్రధాన వడ్డె కొక్కెర క్రిష్ణ సమ్మక్కను తీసుకు రానున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమ్మక్క రాకను ప్రజలకు తెలియ చేయడంలో భాగంగా గాలిలోకి కాల్పులు జరిపి స్వాగతం పలుకుతారు. మంత్రి సీతక్కతోపాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ, ఐటిడిఎ పిఓ అంకిత్ తదితరులు పాల్గొనున్నారు. వడ్డెలు పొదెం బాబు, దబ్బగట్ల క్రిష్ణయ్య, దబ్బగట్ల జనార్ధన్, కాక ఫణికుమార్, అట్టం నాగరాజులు ప్రత్యేక



పూజలు నిర్వహించి పగిడె రూపంలో వున్న సారలమ్మ భర్త గోవిం దరాజులను తీసుకుని బయలుదేరారు. దేవాలయం నుండి వడ్డేలు బయటకు రాగానే గ్రామానికి చెందిన మహిళలు రహదారికి అడ్డంగా పడుకొని పొర్లు దండాలు పెడుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు కోరెగట్ల లక్ష్మణ్‌రావు, ఏటూర్‌నాగారం తహసీల్దార్ ఖాజా సిదరొద్దీన్, సిఐ రాజు పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా తొలిఘట్టం..

మేడారం జాతరలో తొలి ఘట్టం ఆదివాసీ గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఆదివాసీ గిరిజనులు నృత్యాలు చేస్తూ మేడారంలోని గిరిజన భవన్ చేరుకున్నారు. మేడారం పూజారులు వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆదీవాసుల్లోని 4,5,6,7 గొట్టు వేల్పులకు చెందిన వారు వారి గ్రామాల నుండి వెంట తెచ్చిన దారెల్లి కర్రలు, దేలుగుడ్డలతో సాంప్రదాయాలు ఉట్టి పడేలా శివసత్తుల శిగాలు, పోతురాజులు, లక్ష్మీదేవరలు నృత్యాలు చేస్తూ సంబరాలు చేశారు. సుమారు గంట పాటు ఆదివాసీ భవన్ ఆవరణలో తమ సాంప్రదాయాలను తెలుపుతూ గిరిజనులు నృత్యాలు చేశారు. అనంతరం మేడారం పూజారులు అక్కడి తునికి చెట్టుకు గిరిజన సాంప్రదాయంతో పూజలు చేసి గొట్టు వేల్పుల సమ్మేళరం ప్రారంభమైనట్లు ప్రకటించారు. అలాగే మేడారం మహా జాతర సందర్భంగా జంపన్న వాగులో పుణ్య స్నానాలతో జన సందోహంగా మారిపోయింది. కన్నెపల్లి నుండి సారలమ్మ గద్దె పైకి రావడంతో మహా జాతరకు లక్షలాదిగా సందర్శకులు తరలివచ్చారు. ఆనవాయితీ ప్రకారం ముందుగా జంపన్న వాగు కు చేరుకొని మొక్కులు చెల్లించారు. శివసత్తుల పూనకాలతో జంపన్న వాగు పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పెద్ద సంఖ్యలో పారిశుధ్య కార్మికులను నియమించి జంపన్న వాగు పరిసర ప్రాంతాలు కలుషితం కాకుండా చర్యలు చేపడుతున్నారు. వేల సంఖ్యలో మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను, నల్లా కనెక్షన్లు ఏర్పాట్లు చేసింది. జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో మత్స్యశాఖ అధ్వర్యంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసింది. నిరంతరం అధికార యంత్రాంగం ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అలాగే ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ప్రత్యేక చొరవతో జిల్లా పంచాయతీ విభాగం ద్వారా జాతరలో పారిశుధ్యం మెరుగుకు అత్యంత ప్రాధాన్యత కల్పించారు. ఆలయ ప్రాంగణంతో పాటు ప్రజల దర్శనానికి వెళ్లే సెక్టార్లు, 4 వేల మంది పారిశుధ్య కార్మికులను నియమించి పరిశుభ్రంగా ఉంచుతూ మేడారం పరిసరాలు స్వచ్ఛ పర్యవేక్షణ స్థలాలుగా తీర్చిదిద్దుతున్నారు. ప్రజాప్రతినిధులు, అతిధులు ఎక్కువగా సందర్శించే ప్రాంతం కావడంతో అధికారులు నిరంతరం పర్యవేక్షించి పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. బుధవారం సారలమ్మ, రేపు



సమ్మక్క తల్లులు గద్దెల మీదకు రానున్న సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి సందర్శకులు మేడారానికి చేరుకుంటున్నారు. బుధవారం వేకువజాము నుంచే క్యూలైన్‌లకు చేరుకొని దర్శనాల అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారాలమ్మ గద్దె మీదకు రానున్న సందర్భంగా గ్రామస్తులు వారి వారి సాంప్రదాయల ప్రకారం సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద విశేష పూజలు నిర్వహించారు. ఇందుకు దేవాదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు తగు ఏర్పాట్లు చేసారు. మేడారం జాతర దృష్ట్యా ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఇసుక విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు ఇసుక లోడింగ్, ఆన్‌లైన్ విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సందర్శకుల సౌకర్యార్థం ట్రాఫిక్ దష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఇతర జిల్లాలకు పరిమితిలో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని తెలిపారు.







ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలు

ప్రతిబింబించేలా...

- ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాప్స్ సమ్మేళనం
- రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి



దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంస్కతీ, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాప్స్ సమ్మేళం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయా(సీతక్క) అన్నారు. బుధవారం మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడారం మహా జాతర సందర్భంగా మేడారం హరిత హెూటల్ ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాప్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఆదివాసీ సంస్కతి సంప్ర దాయాలను ప్రతిబింబించే విధంగా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాప్స్ ఎక్స్పో ఏర్పాటు చేసి ప్రదర్శన చేయడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 20 మంది ట్రైబల్ కళాకారులు తయారు చేసిన దుస్తులు, వస్తువులను ఈ సమ్మేళనం లో ఏర్పాటు చేసి వాటిని అమ్మకాలకు పెట్టినట్టు తెలిపారు. సెంట్రల్ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థీమ్ పేవిలియంలో దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సాంప్రదాయ, సంస్కతుల కళాఖండాలను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు.



ఉపయోగకరంగా 'మేడారం యాప్'

- జంపన్న వాగు వద్ద మిస్సింగ్ క్యాంపు
- జిల్లా కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతర జంపన్న వాగు వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిస్సింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మేడారం జాతరలో తప్పిపోయిన వారికోసం 11 మిస్సింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా తప్పిపోయిన వారి వివరాలను సేకరించి వెంట వెంటనే సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని చెప్పారు. మేడారం మహా జాతరలో తప్పిపోయిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని అన్నారు. జాతర రూట్ మ్యాప్ వివరాలు దర్శనం, క్యూలైన్లు, జంపన వాగు, చిలకల గట్టు, వైద్య ఆరోగ్య శిబిరాల ప్రదేశాలు, జాతరకు సంబంధించిన పూర్తి సమాచారం వివరాలు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. సందర్శకులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జంపన వాగులో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ నిత్యం అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సందర్శకుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున తగినన్ని సౌకర్యాలు కల్పించి ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి మిస్సింగ్ క్యాంపు లో ఒక జిల్లా స్థాయి అధికారీ నిరంతరం పర్యవేక్షిస్తూ సేవలందిస్తున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో చిన్న పిల్లలను, వద్దులను జాగ్రత్తగా చూసుకుంటూ వనదేవతలను దర్శించుకొని క్షేమంగా తమ తమ ఇండ్లకు చేరుకోవాలని సూచించారు.



విశిష్ట సేవలే లక్ష్యంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

మేడారం జాతర పరిసర ప్రాంతాలు,క సందర్శకుల సేవలకు 26 మంది జూనియర్ వాలంటీర్ కార్యక్రమాల ద్వారా విశిష్ట సేవలు ప్రారంభమయ్యాయి. జాతర పరిసర ప్రాంతాలలో సెక్టార్‌కు క్యూ లైన్ లలో సేవలతో పాటు ప్రమాదవశాత్తు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేస్తారు. సమ్మక్క సారలమ్మ గద్దెలకు వచ్చేటప్పుడు అసౌకర్యం కలగకుండా రెడ్ క్రాస్ చేపట్టే అన్ని కార్యకలాపాలకు వాలంటీర్లు వెన్నుముకగా ఉంటున్నారు.

మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్
మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని అటవీ పర్యావరణ, దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మేడారం జాతరను పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మల నామస్మరణతో నేడు యావత్ తెలంగాణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారక్కలు వీరోచిత పోరాటం చేసి, వీరమరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదాజీవించే ఉన్నారన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క, సారక్కలే స్ఫూర్తి ప్రదాతలు అని సమ్మక్క, సారక్కల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ గొప్ప సంకల్పబలంతో పోరాటం చేసి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. మేడారం మహాజాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా నిలవడం తెలంగాణ ఖ్యాతిని, జాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా, ప్రతి ష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందని మంత్రి పేర్కొన్నారు. అన్ని శాఖలు సమ న్వయంతో పని చేస్తూ భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదు పాయాలను కల్పిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయశక్తులా కషి చేస్తుందని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటూ, గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శించుకొని, క్షేమంగా ఇళ్ళకు చేరుకోవాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

సమ్మక్క సారలమ్మల జాతర భక్తులకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి
మేడారం సమ్మక్క, సారలమ్మల జాతర సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు జరుపుకునే అతిపెద్ద పండుగల్లో మేడారం జాతర ఒకటని, వారి సాంప్రదాయం, సమాజ స్ఫూర్తి గొప్ప కలయిక అంటూ ప్రధాని పేర్కొన్నారు. మనమంతా ఆ వనదేవత లకు ప్రణమిల్లాలని సూచించారు. వారి ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందామని ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

పోలీసు జాగిలానికి ఘనంగా నివాళులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



అనారోగ్యం తో మృతి చెందిన పోలీసు జాగిలానికి పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళుల ర్పించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ డాగ్ స్క్వాడ్ విభాగంలో గత ఎనిమి దేండ్లుగా హ్యాంగ్లర్ యాకరాజు పర్యవేక్షణలో సేవలందిస్తున్న స్వీటీ పోలీసు స్నిఫర్ జాగిలం అనారోగ్యంతో బుధవారంరాత్రి మృతిచెందింది. ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్‌తోపాటు డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన సిబ్బంది మృతిచెందిన పోలీసు జాగిలం కళేభరంపై పూలమాల వుంచారు. అనంతరం సాయుధ పోలీసులు, అధికారులు, సి బ్బంది పోలీసు జాగిలం స్వీటీకి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ పోలీసు జాగిలం మృతిపట్ల విచారంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ ఇన్‌ఛార్జిలు ప్రభాకర్, ఆనంద్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ మేళాకు 12 దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్



బల్దియా లో నిర్వహించిన రెవెన్యూ (పన్నుల) సమస్యల పరిష్కార మేళాలో కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబంధించి ఐదు, కాజీపేట సర్కిల్ పరిధికి సంబందించి ఏడు దరఖాస్తులు మొత్తంగా 12 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహిస్తున్నామని,ఇట్టి కార్యక్రమంలో నూతన ఇంటి నిర్మాణం ఇంటి పన్ను, ఇంటి పన్ను సవరణ,ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు, ఖాళీస్థలం పన్ను నుండి ఇంటిపన్ను మార్పు తదితర సమస్యల పై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇక్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మాస్ మండల కన్వీనర్‌గా భాస్కర్

నవతెలంగాణ-పర్వతగిరి



మాదిగల ఐక్య సంక్షేమ సంఘం మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన బొట్ల భాస్కర్‌ను నియమిస్తూ ఆ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి సూరారపు నిరంజన్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మాదిగ సామాజిక వర్గాన్ని పార్టీలకతీతంగా ఒక వేదికకు తీసుకువచ్చేలా కషి చేయాలని భాస్కర్ ను కోరారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన ఈర్ల సరోజన గుండె సంబంధ వ్యాధి తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం, ఇటీవల మరణించిన గడెం ఉప్పలమ్మ ల కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిషోర్‌రెడ్డి రూ.5 వేల చొప్పున రెండు కుటుంబాలకు అల్లం మర్రేడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, సాయిలు ప్రభాకర్, జక్కుల సరిత, రాంబాబు, రాజు, బాబూరావు, ఈర్ల ప్రవీణ్, రాజయ్య, నరేందర్, మల్లయ్య, సురేష్, రాజు, అశోక్, శ్రీధర్, రహీం పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్

నవతెలంగాణ-నెక్కొండ
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలనుసారంగా నెక్కొండ వైస్ ఎంపీపీ పదవికి ఈనెల 28న ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామారపు పుండరీకం మృతిచెందగా రెండేళ్లుగా ఆస్థానం ఖాళీగా ఉంది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులకు ఈనెల 24లోపు నోటీసులు జారీ చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 28న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందన్నారు. ఎన్నిక నామినేషన్ పరిశీలన అధికారిగా నర్సంపేట ఏరియా పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారెడ్డి వ్యవహరిస్తారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు సమంగా ఎంపిటీసీలు ఉండడంతో గట్టి పోటీ నెలకొనే పరిస్థితి ఉంది.

ఉద్యోగం సాధించినందుకు గర్వించాలి : సీపీ అంబర్ కిషోర్‌ఝూ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి
పోలీసు ఉద్యోగం సాధించినందుకు గర్వించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. బుధవారం మడికొండలోని సిటీ పోలీసు శిక్షణా కేంద్రంలో స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల (సివిల్) శిక్షణా తరగతులను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుళ్ల నియామకాల్లో భాగంగా ఇటీవల ఎంపికైన ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లను ప్రాథమిక పోలీసు శిక్షణ నిమిత్తం రాష్ట్రంలోని వివిధ పోలీసు శిక్షణా కేంద్రాలకు కేటాయించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన 201 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు ఈ కేంద్రంలో శిక్షణ పొందనున్నారు. శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అంబర్ కిషోర్ ఝూ ప్రారంభించారు. మడికొండ శిక్షణా కేంద్రానికి శిక్షణ నిమిత్తం వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లను ముందుగా అభినందించారు. 9 నెలలపాటు సాగే ఈ శిక్షణలో ట్రైనీ కానిస్టేబుళ్ల క్రమశిక్షణతో మెలగాలన్నారు. శిక్షకుడు తెలిపే అంశాలపై పట్టుసాధించాలన్నారు. సమాజంలో ప్రజల హక్కులను, చట్టాలను పరిరక్షించే బాధ్యత మీ భుజస్కంధాలపై వుంటుందన్నారు. నాలుగు సింహాల గుర్తును మన శరీరంపై అలంకరించేందుకు అర్హత కలిగిన వాడు పోలీసు మాత్రమేనన్నారు. మనకు ఇచ్చిన ఈ గౌరవానికి తగ్గట్టుగా ప్రజలకు బాసటగా నిలవాలన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుంటే భవిష్యత్తులో మీకు అప్పగించిన విధుల్లో రాణించడం ద్వారా అధికారుల నుండి వ్యక్తిగత గుర్తింపు వుంటుందన్నారు. అనంతరం పోలీసు కమిషనర్ చేతుల మీదుగా పోలీసు వాచకాలను ట్రైనీ కానిస్టేబుళ్లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పిటిసి ప్రిన్సిపాల్ రాగ్యానాయక్, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఆర్ఐ ఉదయభాస్కర్, ఇన్స్‌పెక్టర్ రవికుమార్, మడికొండ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్, సిటిసి ఎస్సైలు లలిత, రాజు, హరికృష్ణ, రణధీర్, విఠల్, సతీష్, ఎఎస్సై నర్సంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా షాదీముబారక్ : మంత్రి సురేఖ



నవతెలంగాణ-వరంగల్
వరంగల్ మహేశ్వరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీని బుధవారం రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య లు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆడబిడ్డలకు అండగా షాది ముభారక్ పథకం ఉంటున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, కాంగ్రెస్ నాయకులు గుండెటి నరెందర్, మీసాల ప్రకాష్,నదీం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- షాహిన్ కళాశాల ప్రారంభంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ ములుగు రోడ్డు లోని షాహిన్ జూనియర్ కళాశాలను కేయూ వీసీ తాటికొండ రమేష్‌తో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఉంటే దేనినైనా సాధించవచ్చు విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. విద్యా ర్థులు కాలంతో పోటీపడాలని సమయాన్ని వృథాచేయకుండా అహర్నిశలు శ్రమించి మంచి భవిష్యత్తును సాధించడానికి విద్యార్థులు పట్టుదలతో కషి చేయాలన్నారు. షాహిన్ గ్రూప్‌ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో డిగ్రీ, పీజీ స్థాయిలో చదువుతోపాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యాన్ని సాధించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ రియాజ్, ప్రొఫెసర్ జానయ్య, షాహిన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ మహమ్మద్ సర్దార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ జహూర్, కాలేజీ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తుతో చిత్తవుతున్న యువత

నగరంలో అడ్డగించే వారు లేక విచ్చలవిడిగా అమ్మకాలు - నిద్రావస్థలో పోలీసు నిఘా నేత్రం

నవతెలంగాణ-వరంగల్
వరంగల్ నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న గంజాయి అమ్మకాలతో యువత మత్తులో చిత్తవుతుంది. సరదాగా మొదలవుతున్న వ్యసనాలకు అలవాటుపడుతున్న యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. చీకటిపడిందంటే వరంగల్ వెంకట్రామ జంక్షన్, రైల్వేస్టేషన్ పరిధిలో, బస్టాండ్, కూరగాయల మార్కెట్ ఏరియాల్లో దళారులు యువతకు గుట్టుచపుడు కాకుండా ప్యాకెట్లలో గంజాయిని సరఫరా చేస్తున్నారు. వరంగల్ నగరంలో యువత కొందరు గంజాయి కి అలవాటు పడి జీవితాలను చిత్తుచేసుకుంటున్నారని చర్చ సాగుతుంది. వరంగల్ నగర పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా గంజాయి సేవించిన యువకులు చిన్నచిన్న గొడవలతో మొదలై ఆక్రోశంతో హత్యలు జరిగేస్థాయి వరకు వెళుతున్నాయి. ఇటీవల జరిగిన హత్యల్లో ఇలాంటి యువకుల పాత్ర కీలకంగా ఉందని పలువురు అనుకుంటున్నారు. యువత సన్మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదువుకుంటారనే తమ తల్లిదండ్రులు అనుకుంటే యువత మాత్రం మత్తుకు బానిసై చెడుమార్గంలో తిరుగుతూ తమ జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో నగరంలోని ఉర్సు, కరిమాబాద్, లేబర్‌కాలనీ వంటి పలు ప్రాంతాల్లో జరిగిన హత్య సంఘటనల్లో మత్తుకు అలవాటు పడిన వారే ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేసిన విషయం విధితమే. వరంగల్ నగరంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న రైల్వేస్టేషన్ ఉన్నది. పోలీసుల నిఘా నేత్రానికి అందకుండా నగరం లోకి వివిధ రాష్ట్రాల నుండి గంజాయి తీసుకొచ్చి అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి చాలా మందిని అరెస్టు చేసినప్పటికీ కొంతమంది పోలీసుల కన్నులు గప్పి తప్పించుక తిరుగుతున్న వారు లేకపో లేదు.



నగరంలో పాన్‌డబ్బాలలో సిగరెట్లలో గంజాయి పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారని పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. యువకులు అలాంటి సిగరెట్లు కొనుక్కొని మారు మూల ప్రాంతాలైన కీర్తి నగర్, ఎన్‌టీఆర్ నగర్, దేశాయిపేట్, ఉర్సు గుట్ట, కిల వరంగల్, ఓసిటి, వంటి పలు ప్రాంతాల లో వెళ్లి గంజాయి సేవిస్తూ అర్థరాత్రి వరకు పరి సర ప్రాంతాల్లో ఉంటూ మధ్య రాత్రి సమయంలో ఇంటి కి వెళ్లేక్రమంలో రోడ్డు ప్రమాదాలు జరిగినా సంఘటనలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనల ద్వారా విషాద ఛాయలు కలిగిన కుటుంబాలు లేకపోలేదు. గతంలో ఎన్టీఆర్‌నగర్ ఓ యువకుడు మత్తుకు అలవాటుపడి మత్తు ఇంజక్షన్ వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉన్నది. గతంలో ఓ వివాహ వేడుకలో మత్తు సేవించి చిన్న చిన్న గొడవ ముదిరి ఒకవ్యక్తిని దారుణ హత్య కు గురి చేసిన సంఘటన ఉన్నది. ఇప్పటివరకు జరిగిన హత్యలలో చాలా వరకు మత్తుకు అలవాటు పడిన వారే హత్యలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గంజాయి మత్తు పదార్థాలు ఏ ఏ ప్రాంతాల్లో అమ్మకాలు జరుపుతున్నారో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి మొదట్లోనే గంజాయి కొనకుండా, అమ్మకుండా నియంత్రణ చర్యలు చేపట్టి, యువకులు మత్తుకు బానిస కాకుండా సన్మా ర్గంలో నడిచేందుకు మానసిక పరిపక్వతను పెంపొందించేందుకు మరికొన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలనుకునే వారు లేక పోలేదు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గంజాయి కి బానిస కాకుండా ఉండేందుకు యువత పైన ప్రత్యేక దష్టికేంద్రీకరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో కృషి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-గీసుగొండ
ఆరు గ్యారెంటీ హామీల అమలుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని కొనాయిమాకుల రైతువేదికలో సంగెం, గీసుకొండ మండలాల షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో పూర్తి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ మాట తప్పే పార్టీ కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా బలపేతమవ్వాలని ఆయన కోరారు. పెళ్లికి ముందే షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్దిదారులకు అందేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహశీల్దార్ కృష్ణవేణి, రియజొద్దిన్, కాంగ్రెస్ మండల నాయకులు కూసం రమేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ యూత్ నాయకుడు అనిల్‌యాదవ్‌కు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రూట్ మార్కెట్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొంగల చెన్నమల్లు యాదవ్, మహిళా కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, సంపత్‌యాదవ్, సాధం సునీల్, గడల రమేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్ యాదవ్, దేశాయిపేట అధ్యక్షుడు మేకల సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 21న టీఎస్ఆర్‌జేసీ సెట్-2024

నవతెలంగాణ-హసన్‌పర్తి
ఏప్రిల్ 21న టీఎస్ఆర్‌జేసీ సెట్-2024 నిర్వహిస్తున్నట్లు టీఎస్ఆర్‌జేసీ సెట్-2024 జిల్లా కోఆర్డినేటర్ ఇందుమతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశాల కొరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. జనవరి 31 నుంచి మార్చి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు టీఎస్ఆర్‌జేసీ సెట్-2024 వెబ్‌సైట్‌నందు కాని సెల్‌నెం.9866559727 నెంబర్‌ను గాని సంప్రదించవచ్చని వివరించారు.

ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి
ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మండలంలోని బైరాన్‌పల్లిలలో ఎఫ్ఎంసీ సాంఘీక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణ నిర్మూళనపై అవగాహన పోస్టర్‌లను ఎమ్మెల్యే నాగరాజు ఆవిష్కరించి మాట్లాడారు. బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలకార్మికులు, లైంగిక వేధింపులు ,బాలల అక్రమ రవా ణా నిర్మూలనపై ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని సమస్యలు లేని గ్రామంగా చేయడం కోసం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై సమాజ సేవకోసం అహర్నిశలు పాటుపడాలన్నారు. గ్రామాన్ని సురక్షిత గ్రామంగా మలచడానికి గ్రామంలోని ప్రముఖులందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సురేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, గడ్డం శివరాం, నరేష్, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో రైతు సంఘాల నిరసన



నవతెలంగాణ-వరంగల్
వ్యవసాయ నల్ల చట్టా లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ సమయంలో కేం ద్రంలోని బీజేపీ ఎన్ డి ఏ ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కినందున ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో రైతు సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి 15 నిమిషాలు నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సంయు క్త కిసాన్‌మోర్చా జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, కోరబోయిన కుమారస్వామి, వీరగోని శంకరయ్య, సుంచు జగదీష్, బైరబోయిన ఐల య్య మైదం పాని, బషీర్, ఎండి పాషా, ఇనుముల కృష్ణ పాల్గొన్నారు.

గీసుగొండ : 2022 సంవత్సరంలో రైతులతో బీజేపీ కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలో మచ్చాపురం నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై ఎస్‌కేఎం పిలుపుమేరకు రైతు భద్రత పై జరుగుతున్న కుట్రకు వ్యతిరేకంగా మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయిన బిజెపిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టాన్ని పార్లమెంట్లో తీసుకురావాలని అన్నారు. రైతులకు నష్టం చేసే నాలుగు రెబల్ కోడ్లను రద్దు చెయ్యాలని అని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై పోలీసుల దాడులను తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సోమిడి రవీందర్,జిల్లా కనకయ్య, గూడ సురేష్,రామారావు, సాయి, అనిల్, బిల్లా పద్మారావు,సాంబయ్య తదితులు పాల్గొన్నారు.

చట్టసభల్లో వాటాకై మహా పాదయాత్ర : ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని

నవతెలంగాణ-నయీంనగర్



సామాజిక రంగాల్లో మేము ఎంతమందిమో మాకు అంత వాటా కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా చట్టసభల్లో బీసీవాటా సాధన కోసం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్ పల్లి నుండి మార్చి 1 నుండి జరుగు బీసీ మహా పాదయాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని అఖిలభారత ఒబిసి జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అభివద్ధి జరగాలంటే చట్టసభల్లో సమాన వాటాతో మాత్రమే సాధ్యమవుతుందని, ఆ వాటా సాధన కోసం పోరాటాలకు పుట్టినిల్లు, వీరులను కన్న తెలంగాణ గడ్డ నుండి ప్రారంభమై బహుజన వీరుల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ సాగే ఈ యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ వైస్ చైర్మన్ వెలుగు వనితక్క, రాష్ట్ర నాయకులు ఏటిగడ్డ అరుణక్క, డాక్టర్ చిత్తం ప్రవీణ్ కుమార్, చాపర్తి కుమార్ గాడ్గే, పద్మజా దేవి, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, న్యాయవాది కూనూరు రంజిత్ గౌడ్, ఐతం నగేష్, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, సిద్ధి రాజు యాదవ్, గోధుమల కుమారస్వామి, కూరాకుల భారతి, చంటి ముదిరాజ్, సూర స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వనం వీడి జనంలోకి సారలమ్మ

- గద్దెపై కొలువుదీరిన అమ్మవారు
- వేలాది మంది భక్తుల కోలాహలం మధ్య సారలమ్మ రాక





నవతెలంగాణ-ఆత్మకూరు

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రం పహాడ్ మినీ మేడారం జాతర భక్తుల కోలాహలం మధ్య సారలమ్మ తల్లి గద్దెకు చేరింది. మంగళవారం వండలంలోని అగ్రంపాడు సమ్మక్క, సారలమ్మ జాతరలో సారలమ్మ గద్దెకు చేరడంతో జాతర ప్రారంభమైంది. సారలమ్మ పూజారి గోనెల వెంకన్న ఇంటి నుండి అమ్మవారిని తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. ముందుగా డప్పుచప్పుళ్ల మధ్య పసుపు, కుంకుమ ఉడుతల గోవర్దన్ పూజారి ఇంటి నుండి అంకమ్మ దేవత, గోవిందా లక్ష్మి పూజారి ఇంటి నుండి లక్ష్మీ దేవనమ్మలను, బామ్మగోని సత్యం బొత్తలపల్లి ఇంటి నుండి ఘటం కుండలను, గోనెల రవీందర్ ఇంటి నుండి వారాల కుండలను చివరిగా గోనాల వెంకన్న సారలమ్మను భారీ పోలీస్ బందోబస్తుతో వేలాది మంది భక్తుల కోలహాలం మధ్య పోలీసులు రోప్‌పార్టీ సహాయంతో భక్తులను కంట్రోల్ చేస్తూ వ నంచాటున సారలమ్మ తల్లిని గద్దపై ప్రతిష్ఠించారు. జాతరలో పోలీసు, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది విధులు నిర్వహిస్తూ భక్తులకు ఆటంకం కలగకుండా చూస్తున్నారు. సారలమ్మ తల్లి గద్దెకు చేరటంతో భక్తుల తాకిడి పెరిగింది. ఒడి బియ్యం, బంగారం, మొక్కులు సమర్పిస్తూ గద్దెపై కొలువు దీరిన తల్లిని దర్శించుకున్నారు.

క్రౌడ్ కంట్రోల్‌లో పోలీసులఇబ్బందులు ..

అగ్రంపాడు జాతరలో సారలమ్మ తల్లిని గద్దెపైకి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. సారలమ్మ తల్లిని గద్దె పైకి తీసుకువచ్చే సమయంలో భక్తులు ఒక్కసారిగా తోసుకుంటూ పూజారుల మీదకు వచ్చారు. దీంతో పూజారులు కొంత ఇబ్బంది ఎదుర్కొన్నారు. తల్లిని గద్దెపైకి చేర్చేంతవరకు పోలీసులు రోప్ పార్టీ సహాయంతో భక్తులను కంట్రోల్ చేస్తూ.. అమ్మవారిని గద్దె పైకి చేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకోవటంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఈవో తీరుపై అసహనం వ్యక్తం..

ఈవో శేషగిరి తీరుపై పలు శాఖల అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతరలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ఈవో విఫలమయ్యాడంటూ పలువురు చర్చించుకుంటున్నారు. జాతర ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న వారికి తాగు నీరు, కుర్చీలు, ఫోన్ ఛార్జింగ్ పాయింట్స్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించలేదంటూ జాతర డ్యూటీ చేసే ఉద్యోగులు వాపోతున్నారు.

మీడియా పాయింట్ ఏర్పాటు చేయలేదు. మీడియా ప్రతినిధులకు కనీస ఏర్పాట్లు చేయలేదని మీడియా వారు ఈవో పై అసహనం వ్యక్తం చేశారు.

అమ్మవారిపేటలో గద్దెలపైకి చేరిన సారలమ్మ ...

కాజీపేట : మండలం 44వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేట మినీ మేడారం జాతరకు ప్రభుత్వం యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. వర్ధన్నపేట నియోజకవర్గంలోని అమ్మవారిపేట జాతరను దర్శించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. బుధవారం జాతరలో కోడూరు రాజలింగం ఇంటి నుంచి ఉదయం సమ్మక్క, సారలమ్మ పూజారులు చిన్న వడ్డే పెద్ద వడ్డేలు తీసుకొచ్చారు. అనంతరం దామెర గుట్టులో నుంచి సాయంత్రం సారమ్మను గద్దెపైకి డప్పు వాయిద్యాలతో బాణాసంచా పేలుస్తూ సంప్రదాయ పూజలు చేసి వనం నుండి జనంలోకి సారమ్మలను తిసుక వచ్చారు.మూడు రోజుల పాటు జరిగే జాతరకు భక్తులు జాతర ప్రాంగణంలో గుడారాలు వేసు కొని భక్తులు తల్లుల కోసం ఎదురు చూసరు. సరమ్మతల్లి రావడంతో భక్తుల దర్శించుకొనీ కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. మినీ మేడారం అమ్మవారిపేట జాతర దర్శించుకునేందుకు సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారు.



గురువారం దామెర గుట్టు నుంచి వనదేవత సమ్మకకు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి భారి పోలీసులు బందోబస్తు మధ్య సమ్మక్క తల్లిని డప్పు వాయిద్యాల మధ్య గద్దెలపైకి తిసుక వస్తారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తారు. అధికారులు, జాతర కమిటీ సభ్యులు నేటి కొరకు అన్ని ఎర్పట్లు చేశారు.

జోగంపల్లిలో సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్సీ సిరికొండ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారులోని జోగంపల్లి గ్రామంలో జరుగుతున్న మినీ సమ్మక్క, సారలమ్మ జాతరను బుధవారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి సందర్శించి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. మొక్కలు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలను సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో ప్రత్యేక నిధులతో మినీ మేడారం జాతరను అభివృద్ధి చేశానన్నారు. రానున్న రోజుల్లో భూపాల పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, నాయకులు నిమ్మల మహేందర్, షేక్ గౌస్, సారయ్య, రాజయ్య, కొమరయ్య, సుదర్శన్, బేర్గు రాకేష్, కొత్తగట్టు సాయికష్ణ, బుర్ర విజయ్, అశోక్ పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో మాస్టర్జీ విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మాస్టర్‌జీ హై స్కూల్ కిషన్‌పురలో ఒలింపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహించగా 5 వ తరగతి చదువుతున్న కోమలి సాయి షణ్ముఖి 7 వ తరగతి చదువుతున్న కక్కెర్ల వైష్ణవి వికాస్ మాస్టర్ జి స్పెల్ బీ ఎస్ఆర్ఎఫ్ పోటీల్లో జిల్లాస్థాయిలో టాపర్ గా నిలిచారు. అలాగే సైన్స్ ఒలింపియాడ్ లో 9వ తరగతి చదువుతున్న రామ్ చరణ్, అబ్దుల్ రహమాన్ జోనల్‌లో 2వ ర్యాంక్ రూ.500ల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులని ప్రిన్సిపాల్ రజిత , మెడల్స్, సర్టిఫికెట్‌లతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చత్రపాల్ సింగ్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో సేవలకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-సుబేదారి



మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతరలో వాలంటరీ సేవలు అందించడానికి హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి 70 మంది విద్యార్థులు మేడారం జాతరకు, 70 మంది అగ్రం పహాడ్ జాతరకు బుధవారం బయలుదేరినట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులుగా భక్తులకు ఉత్తమమైన సేవలు అందించాలని, సామాజిక సేవకే అంకితం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

జవాన్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కమలాపూర్



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన తెప్ప శ్రావణ్‌కుమార్ సిఆర్పిఎఫ్ జవాన్, గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి మృతి చెందగా వారి కుటుంబాన్ని వరంగల్ ఎక్స్ సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్స్ సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలిగెటి శ్రీనివాస్, వైస్‌ప్రెసిడెంట్ సుధాకర్, సభ్యులు వంగారి రాజేష్, అబ్బాస్ రాతిపల్లి రాజు, కడారి బిక్షపతి, మాజీ సర్పంచ్ సంగతి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో 163 జాతీయ రహదారిపై దామెర వద్ద మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో శ్రీరామ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేయగా దామెర ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎస్సై కొంక అశోక్, ఫౌండేషన్ చైర్మన్ గురజాల శ్రీరామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వెళ్లే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రాజకుమార్, రమేష్ , కొమురయ్య ఎడ్ల డేవిడ్, దామెర శాంత రాజ్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని గుడెప్పాడ్-ఆత్మకూరు మధ్య నేషనల్ హైవే 163వ పై మంగళవారం రాత్రి టాటా ఏసీ ఆటో అదుపుతప్పి కల్వర్టు పైకి దూసుకెళ్లిన ఘటనలో ఐదుగురు గాయాలపాల య్యారు. స్థానిక సీఐ అర్.సంతోష్ కథనం ప్రకారం టాటా ఏసీ ఆటో మద్దూర్ నుండి మేడారం జాతరకు వెళుతుంది. ఆటోలో 12 మంది ప్రయాణం చేస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆటో అదుపు తప్పి కల్వర్టుకు ఢీకొట్టడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. ముందు కూర్చున్న ఇద్దరు ఆటోలో ఇరుక్కుపోవడంతో గ్యాస్ కట్టర్ సహాయంతో ఆటోను కట్ చేసి వారిని బయటకుతీయగా వీరిద్దరికి కాళ్లు విరిగాయి.

గాయాలపాలైన మరోముగ్గురిని పోలీసులు 108 లో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తర లించిన ట్లు సీఐ తెలిపారు. రాత్రి సంఘటన స్థలాన్ని పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ పరిశీలించారు.

జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం నుండి జాతర ముగిసేంతవరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందిస్తారని కళాశాల ప్రొఫెసర్ సత్తి చందర్ తెలిపారు. ప్రతి జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు జాతరకు వచ్చే భక్తులకు ఉపయోగపడతాయని ఇదే క్రమంలో ఈ జాతరలో భక్తులకు తమ విద్యార్థుల సేవలు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను రక్షించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతి పత్రం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలంలోని న్యూ శాయంపేట కందుల బండ ప్రాంతంలో సర్వే నెంబర్ 579, 599 గల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు వివిధ సంస్థల పేరుతో ఆక్రమిస్తున్న భూమిని రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. ఆ ప్రభుత్వ భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలని కాజీపేట సీపీఎం నాయకులు స్థానిక తహశీల్దార్ బావుసింగ్‌కు వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.చుక్కయ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఇల్లు లేనటువంటి పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని ఆ గుడిసెలకు పట్టాలిచ్చి పక్క గహాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వం ఎన్నివిధాలుగా నిర్బంధాలు విధించిన అనేక కష్టాలను ఓర్చుకుని అక్కడ ప్రజలు ఉంటున్నారన్నారు. భూమిని గత ప్రభుత్వం కార్మిక భవనానికి కొంత కేటాయించగా భవన నిర్మాణం చేసి కేటాయించిన స్థలంతో పాటు మరింత భూమిని ఆక్రమిస్తున్నారనీ, అట్టి దురాక్రమములను తక్షణమే అడ్డుకోవాలన్నారు. నాటి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మత సంస్థకు చేసిన కేటాయింపులు వెంటనే రద్దు చేయాలన్నారు. మేస్త్రీల సంఘం పేరుతో కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కందుల బండను కొట్టిన బండ కార్మికులకు ఇళ్ల స్థలాల కోరకు భూమిని కేటాయించాలన్నారు. కార్మిక సంఘ భవనానికి తాము వ్యతిరేకం కాదని ప్రైవేట్ సంస్థల కేటాయింపులను తక్షణమే నిలుపుదల చేసి గుడిసవాసులకు పట్టాలిచ్చి, మౌలిక వసతులు కల్పించాలని,లేని పక్షంలో ఇండ్లు లేనటువంటి, కందుల బండలో బండకొట్టిన కార్మికులను ఐక్యంచేసి రాబోవు కాలంలో పెద్ద ఎత్తున దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, భూ పోరాట కమిటీ సభ్యులు భూక్య కల్పన, జాటోత్ లలిత, తేజావత్ సుజాత, గుగులోత్ శిరీష, మేడ ఉమా, మాలోత్ రజిత తదితరులు పాల్గొన్నారు.

సారలమ్మ ఆగమనంతో పులకించిన భక్తజనం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్ద కోడపాక రెవెన్యూ శివారు జోగంపల్లి గ్రామంలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముందుగా పెద్దకొడపాక గ్రామంలోని కొండా జనార్ధన్ ఇంటి నుండి వీర బోనాన్ని, తడక ఈశ్వర్ ఇంటి నుండి ఘటం కుండ, మైలారం గ్రామం నుండి పసుపు కుంకుమను డప్పుచప్పుల నడుమ జాతర ప్రాంగణానికి తీసుకొని వచ్చారు. మేడారం నుండి వచ్చిన గిరిజన పూజారులు రాజక్క, జంపయ్యలు ప్ర త్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మూడు గ్రామాల పెద్దలు డప్పు చప్పుళ్ల నడుమ పెద్దకొడపాక గ్రామంలోని అమ్మ ధర్మయ్య ఇంటి నుండి సారలమ్మను గద్దె పైకితీసుకొని రావడంతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సారలమ్మ గద్దె పైకి రావడంతో భక్తులు ఎత్తుబెల్లాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ప్రాంగణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల పర్యవేక్షణ చేపట్టారు. త్రాగునీటి సౌకర్యం అందిస్తూ శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేయిస్తున్నారు.

రోడ్డుకు ఇరువైపులా గుంతల పూడ్చివేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మేడారం, ముల్కనూర్, దామెర, కొత్తకొండ జాతరలకు వచ్చి పోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎస్సై గోదారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా గుంతలను మొరంతో పూడ్చివేశారు. పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు, హెడ్ కానిస్టేబుల్‌లు రవికుమార్, కృష్ణమోహన్, బక్కయ్య, సోమ నాయక్, కుమారస్వామి, రాజు, వీరస్వామి, సంపత్, ప్రశాంత్, ఉన్నారు.

డీసీసీబీ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఖాతాదారులకు అన్ని ఆన్‌లైన్ సేవలందిస్తున్న డీసీసీబీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ కురువ నాయక్ అన్నారు. నెక్కొండ డీసీసీబీ బ్యాంకును సందర్శించిన డీజీఎంను నాగారంకు చెందిన ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్‌నాయక్ కలిసి శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సన్మానించారు. డీజీఎం కురువనాయక్ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ ఉద్యోగుల కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సన్మానం చేసినట్లు శ్రీనివాస్‌నాయక్ చెప్పారు. అసైన్డ్ పట్టాలున్న రైతులకు బ్యాంకులో రుణాల అందించేలా చూడాలని కోరారు. డీజీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో డీసీసీబీ బ్యాంకు లాభాలతో నడుస్తోందని, రైతులకు తక్కువ వడ్డీకి అందించే రుణాలు, డ్వాక్రా సంఘాలకు, వ్యాపార, వాణిజ్య రుణాలు, సబ్సిడీ రుణాలు అందిస్తున్న బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్లు ఉదయశ్రీ, తిరుపతి, సొసైటీ సీఈఓలు మోడెం సురేష్, లక్ష్మీనారాయణ, సిబ్బంది నితిన్, తనుజా, ఆనిఫా, రైతులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్య స్కాలర్షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్య స్కాలర్షిప్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరియల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలోచదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 2023 ఆగస్టు నుండి డిసెంబర్ కాలంలో (ఫాల్‌సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు **www.telanganaepass.cgg.gov.in** వెబ్‌సైట్‌లో మార్చి 20 సాయంత్రం 5లోపు దరఖాస్తు చేసుకోవలెను. ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ కార్యాలయములో సమర్పించాలి. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ. 5 లక్షల లోపు ఉండాలి. ఈ పథకం క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయము క్రింద రూ.20 లక్షలు రెండు విడుతల్లో, ఒకవైపు విమాన ప్రయాణ చార్జీలు రూ.60 వేలు వేలు మించకుండా చెల్లించబడునని తెలిపారు.

మరిన్ని వివరాలకు హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటిల సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



విద్యార్థులు జ్ఞాన నైపుణ్యాలతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇంటర్ విద్యాధికారి అజ్మీర గోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తష్ణ జిజ్ఞాస అన్వేషణలతో జ్ఞానం ఏర్పడుతుందని అన్నారు. జ్ఞానం వలనే సంపద, సంపద వలన నాగరికత పురోగతి కలగుతుందని అన్నారు. జ్ఞాన నైపుణ్యాలను, వాటి ఫలాలు పొందే అవకాశాలను అంది పుచ్చుకోవాలని విద్యార్థులకి సూచించారు. అనంతరం ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ దార్శనికత, నిబద్ధత వలన కేవలం ఒక్క సంవత్సర కాలంలోనే అడ్మిషన్‌ల పెరుగుదల, మౌలిక సౌకర్యాల కల్పనలో అభివద్ధి జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలకు గైడెన్స్ ను ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటల సాంస్కృతిక విభావరి ఉర్రుతలూగించింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కరుణాకర్, రాములు, వెంకట్, గణేష్, గోపాలకృష్ణ, అజమ్, మంజుల, ప్రభాకర్, శ్రీకాంత్, ముత్తయ్య, స్వర్ణలత, లతలు తదితరులు పాల్గొన్నారు.

25న సీఓఈ ద్వితీయ స్థాయి అర్హత పరీక్ష

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ సిఓఈ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశానికిగాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 4వ తేదీన మొదటి స్థాయి అర్హత పరీక్షకు హాజరై రెండవస్థాయి అర్హత పరీక్షకు ఎంపికైనటువంటి విద్యార్థులకు ఫిబ్రవరి 25 ఆదివారంన ద్వితీయ స్థాయి అర్హత పరీక్ష(సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ టెస్ట్) నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా సమన్వయ అధికారి, మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల సీఓఈ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మల్లారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, పరీక్ష ప్యాడ్, బ్లూ అండ్‌బ్లాక్‌పెన్, పెన్సిల్‌వెంట తెచ్చుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి 1గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధంకావాలి

నవతెలంగాణ-శాయంపేట

పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని బాలల పరిరక్షణ విభాగం సభ్యులు దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథులుగా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు దామోదర్, రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణిదేవిలు మాట్లాడారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం గూర్చి వివరించారు. విద్యార్థులు పరీక్షా సమయం లో అకుంఠిత దీక్షతో ఇష్టపడి చదువు కోవాలన్నారు. సమాజం పట్ల అవగాహన, జీవితంలోని ఒడిదుడుకులను ఎలా తట్టుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. భయం వీడితే జయం మనదేనని అన్నారు.

రైతులపై లాఠీ చార్జీ చేయడం బీజేపీ అనైతిక చర్యకు నిదర్శనం

- దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలో రాస్తారోకో

నవతెలంగాణ-గార్ల

తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం, రైతులలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఢిల్లీ సరిహద్దులో శాంతియుతంగా అందోళన చేస్తున్న రైతులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం జరిపిన లాఠీ చార్జీ కేంద్ర ప్రభుత్వ అనైతిక చర్యకు పరాకాష్టగా నిలుస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపాటి రాజారావు, జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై మోడి ప్రభుత్వం జరిపిన లాఠీ చార్జీ, పొగ బాంబుల దాడులను ఖండిస్తూ అఖిల భారత కిషన్ సభ పిలుపు మేరకు రైతుల అందోళనకు మద్దతుగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో బుధవారం రాస్తారోకో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తూట్లు పొడిచే విధంగా నల్ల చట్టాలను తీసుకొచ్చిందని,గతఅరు నెలల క్రితం తీసుక వచ్చి న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన అందోళనలో వందలాది మంది రైతులు మరణించారని గుర్తు చేశారు.అనాడు ప్రధాని మోడిఇచ్చిన హామీలను అమలు చేయాలని అందోళన చేస్తున్న రైతులపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ రైతుల అందోళనపై ఉక్కు పాదం మోపు తుందని ఆవేదన వ్యకం చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం సమస్యను ఆలస్యంచేస్తుందని ప్రత్యేక పార్లమెంట్‌ను ఏర్పాటు చేసి మొత్తం23 పంటలపై ఎంఎస్‌పీ హామీపై చట్టం తీసుకురావాలని, కేంద్ర రుణమాఫి వెంటనే ప్రకటించాలని, రైతులపై లాఠీ చార్జీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈరాస్తారోకోలో నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, అలవాల రామకృష్ణ, కె.రామకృష్ణ, జి.వీరభద్రం, ఎస్‌కె.బాజీ పూర్ణచంద్రరావు, ఎస్.నాగరాజు, ప్రవీణ్, బిక్షం, ఎల్లయ్య, రాము పాల్గొన్నారు.





సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ యూనిటీ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

మూడు పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఒక కొత్త పార్టీగా ఆవిర్భవించే సందర్భంగా పార్టీ ప్రచురించిన గోడ పత్రికలను బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ మూడు పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనే కొత్త పార్టీగా ఆవిర్భవించిందని తెలిపారు. బిజెపి, ఎన్డీఏనుఎదుర్కోవడానికి ఫాసిస్టు వ్యతిరేక శక్తులు ప్రజాస్వామిక శక్తులు ఉద్యమాలు నిర్మించాలని దానిలో మన పార్టీ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. నిజమైన కార్మిక వర్గ పోరాటాన్ని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తుందని పేర్కొన్నారు.మార్చి3న ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి రావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఉమ్మగాని సత్యం, మండల కమిటీ నాయకులు పూజలు, లచ్చయ్య, గ్రామ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ, జల్లి వెంకన్న, బత్తుల కృష్ణ, వంగ రవి, మేకపోతుల శ్రీను, వంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం సీనియర్ సభ్యులు యాదగిరి మృతి

- నివాళులు అర్పించిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌కు చెందిన సీపీఎం సీనియర్ సభ్యులు రాపర్తి యాదగిరి (95) మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో మరణించారు. బుధవారం ఉదయం మహబూబాబాద్‌లో వెంకటేశ్వర బజార్లో ఉన్న స్వగృహానికి మృతదేహాన్ని తీసుకురావడం జరిగింది. మరణవార్త తెలిసిన వెంటనే సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ సభ్యులు రావుల రాజు, హేమా నాయక్, ఎర్ర శీను, మందుల మహేందర్, మచ్చ వెంకన్న పూలమాలవేసి భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ సుత్తి కొడవలి నక్షత్రం గల జెండాను కప్పి నివాళులర్పించి నినాదాలు ఇచ్చారు.



పానుగోత్ సిరినాయక్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-మరిపెడ

పానుగోత్ సిరి నాయక్ చిత్రపటానికి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఘన నివాళులర్పించారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని లొక్య తండాలో జరిగిన దశదిన కర్మకు ఎమ్మెల్యే హాజరయ్యారు. వారి పెద్ద కుమారుడు పానుగోత్ దశరథ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ అండ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. రెండో కుమారుడు పానుగోత్ రామారావు, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ సెక్రటరీ మెంబర్ ఇన్ హోం మినిస్టర్ ఆఫ్ సైన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. వారిని ఎమ్మెల్యే మురళి నాయక్ పరామర్శించారు. వారి వెంట మరిపెడ మాజీ సర్పంచులు పానుగోతు రామ్ లాల్, లక్ష్మీపతి, ఐదో వార్డ్ కౌన్సిలర్ పానుగోత్ సుజాత వెంకన్న, మాజీ ఎంపీటీసీలు కేలోతు వస్రం, గుగులోతు భారతి వెంకన్న, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కేలోతు శ్రీనివాస్ నాయక్, ప్రముఖులు రమేష్ రెడ్డి, నర్సిరెడ్డి, అర్జున్, హరి నాయక్, వీరన్న నాయక్, డాక్టర్లు శంకర్ నాయక్, బిఎస్ రాజు, స్థానికులు మహేందర్, రేఖ నాగయ్య, దర్గయ్య తదితరులు ఉన్నారు.

రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీకాంత్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా రాజకీయ పరిస్థితులను చర్చించారు. శ్రీకాంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో పాలకుర్తి నియోజ కవర్గంలో అసెంబ్లీఅభ్యర్థిగా యశస్వినిరెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని పటిష్టపరిచి ఎమ్మెల్యేగా డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను గెలిపించడంలో రెడ్యాల గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు.

మూట ముల్లెతో మేడారం బాట పట్టిన ప్రజలు

- వీధులు వెలవెల... వ్యాపారాలు విలవిలా...
- రేపు సెలవు ప్రకటించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మన్యంలో కొలువుతీరిన సమ్మక్క, సారలమ్మను దర్శించు కోవడం కోసం మానుకోట జిల్లా ప్రజలు, అధికారులు ప్రజా ప్రతినిధులు సిద్ధం అయ్యారు.మహాజాతర సందర్భంగా రేపు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలకు సెలవు ప్రకటించి వచ్చే నెల మార్చి రెండవ శనివారం రోజున వర్కింగ్ డే ఉంటుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పండుగలో కుల మతాలకు రాజకీయాలకతీతంగా పేద ధనిక అనే తేడా లేకుండా ప్రజలు మేడారానికి వెళ్లి రావడం ఆనవాయితీగా మారుతుంది. మేడారం జాతర సందర్భంగా బెల్లం, కొబ్బరి కాయలు, మేకపోతులు, కోళ్లకు డిమాండ్ ఏర్పడింది. మహబూబాబాద్ డిపో నుంచి150 బస్సులు నిరంతరాయంగా తిరగడం కోసం ఏర్పాటు చేశారు.నాలుగు రోజుల పాటు బస్సులు నిర్విరామంగా తిరగనున్నాయి. మేడారం జాతర కోసం జిల్లా నుంచి పోలీసు శాఖ ఆధ్వర్యంలో సుమారు 300 పైగా అధికార ఉద్యోగులు తరలి వెళ్లారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం సుమారు 200 మందిపైగా తరలి వెళ్లారు. మెజార్టీ ప్రజలు మేడారం వెళ్లడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. మేడారం జాతరసందర్భంగా ప్రైవేట్ వాహనాల అద్దెలు కూడా పెరిగాయి. మేడారం జాతరకు ప్రజలు తరలి వెళ్ళతుండడంతో జిల్లాలో వీధులు వెలవెలబోయి అన్ని రకాల వ్యాపారాలు జనం లేక విలవిల బోతున్నాయి. మేడారం భక్తులతో రైల్వే స్టేషన్లు, బస్టాండు కిటికిటలాడుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో అన్నిరకాల పనులు స్తంభించిపోయాయి. వీధి వ్యాపారాలు కూడా తమ చిరు వ్యాపారాలను బంద్ చేసి మేడారానికి బయలుదేరి వెళుతున్నారు.

మేడారం జాతర ఏర్పాట్లు పరిశీలన

జాతర సందర్భంగా మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ స్టేడియంలో భక్తులకు చేసిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో పారిశద్ధ్య పనులను పరిశీలించారు. ఆర్టీసీ డిఎంతో మాట్లాడి బస్సు సర్వీసుల వివరాలు, సమస్యలను తెలుసుకున్నారు. చైర్మన్ వారితో మాట్లాడుతూ జాతర మూడు రోజులు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని సమస్యలుంటే తెలియపరచాలన్నారు. భక్తులకు తాగునీరు, వసతి ఏర్పాట్లు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం శివ, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్ పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతీ గ్రామం, వీధిలో బురద మయం లేకుండా సీసీ రోడ్డు ఉండాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరాజ్య తండా, రావిరాల గ్రామంలో ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులు, మండల కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ చేసిన తండాలఅభివృద్ధిని గతపాలకులు పట్టించుకోలేదన్నారు. సంక్షేమ పథకాలు గత పాలకుల బినాములకే వర్తించే విధంగా చేశారని అన్నారు. ప్రతి బీదవాడికి అందడం లక్ష్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి ప్రతీ తండా, గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులను కేటాయిస్తున్నారన్నారు.నియోజకవర్గంలో13 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు,నెల్లికుదురు మండలానికి ఎన్ఆర్‌ఈజీఎస్‌లో రెండు కోట్ల 40 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించిన మండలంలో 52 మందికి ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయలను మొత్తం 52 లక్షల 632 రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వార్డు సభ్యుడు మంచాల వెంకన్న మృతిచెందగా మృతదేహానికి వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బాలాజీ నాయక్, కాసం లక్ష్మారెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, తాసిల్దార్ కోడి చింతల రాజు, పిఆర్ ఏఈ రాజశేఖర్, నాయకులు జిలకర యాలాద్రి, సుందర్ తోతాద్రి, సతీష్, వీరన్న, రాస వెంకటరెడ్డి, రేఖ, అశోక్, మౌనేందర్, పూర్ణచందర్, మద్ది రాజేష్, క్రాంతి రెడ్డి, శ్రీశైలం కృష్ణ, పట్నంశెట్టి నాగరాజు, నెలకుర్తి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మత చాందస్స వాదులతో పొత్తుకు అవసరమే లేదు

- పిలిచి పొత్తుపెట్టుకునే దౌర్భాగ్యం బీజేపీది
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్‌సెక్యులర్ పార్టీయని, మత చాందస్స వాదులతో భారత రాష్ట్ర సమితికి పొత్తు పెట్టుకునే అవసరం లేదని.. రాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపి అవసరం కోసం అటు చంద్రబాబు నాయుడు, ఉత్తర ప్రదేశ్‌లో మరొకరితో చిన్న చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకునే దౌర్భాగ్యం భారతీయ జనతా పార్టీదని, అది గుర్తించి మాట్లాడాలని హెచ్చరించారు. 13 శాతం ఓట్లు రాని భాజపా నాయకులు బీఆర్ఎస్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ పార్టీలో ఉండి, తెలంగాణా రాష్ట్రానికి తెచ్చిన నిధులు ఎంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సంస్కృతి లేకుండా మాట్లాడుతున్నారని, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా, కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తేలేని వారికి, తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అమలుకానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ సర్కారు నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా 6గ్యారంటీలు పేరిట ఆరు గ్యారెంటీలు 13 హామీల పేరిట రుణమాఫీ, రైతుభరోసా పేరిట రైతులను మోసంచేస్తోందని, 420 హామీలు ఇచ్చారని అమలు చేయాలని కోరితే రూ. 53,193 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఏమూలన సరిపోదన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, సింగపురం జగన్, ఇల్లందుల సుదర్శన్, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, రజాక్, గుర్రం రాజు, గుర్రం ఫాతి కుమార్, ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, ఐలయ్య, పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



వృథాగా పోతున్న త్రాగునీరు...!

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గత 20 రోజులుగా మిషన్ భగీరథ పైపులు లీకేజీతో తాగునీరు వృథాగా పోతుంది. మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలోని మహబూబాబాద్ క్రాస్ రోడ్ మహేంద్ర చికెన్ సెంటర్ ఎదురుగా రెండు ప్రధాన జాతీయ రహదారులు కలిసే మెయిన్ రోడ్డు పైన మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజీతో గత 20 రోజులుగా నీరు వరదలై పారుతుందని స్థానికులు తెలిపారు. దీంతో రోడ్డుపై వచ్చి పోయే వాళ్లకు కాకుండా పలు వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు వాపోయారు. ఇటీవల కాలంలో మిషన్ భగీరథలో విచ్చలవిడిగా మిషన్ భగీరథ లీకేజీలవుతున్నాయని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అసెంబ్లీలో ప్రస్తావించిన విషయం తెలిసిందే. అయినా అధికారులు వారికి ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలను ఆపాలని పట్టణవాసులు కోరుతున్నారు.





ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ ఏర్పాట్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలో 24, 25న నిర్వహించనున్న బొడ్రాయిమొదటి వార్షికోత్సవ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం ఏర్పాట్లను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న బొడ్రాయి ఏర్పాట్లు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, పోత రాజు,నాయకులు భువనగిరి గంగాధర అనుమాండ్ల వెంకటేశ్వర్లు, పిల్లి సుధాకర్, ఎడ్ల రమేష్, మారినేని కిరణ్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్యఆకుల హరి ప్రసాద్, డాక్టర్ డోలి సత్యనారాయణ పాల్గొన్నారు. బుధవారం బొడ్రాయి వద్ద పారిశుధ్య పనులు, తాగునీటి వసతి, టెంట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోములరవీందర్ యాదవ్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ఘణపురపు అంజయ్య మాలె నాగేశ్వర్ రావు, ఎడ్ల రమేష్, ఆకుల హరిప్రసాద్, పిల్లి సుధాకర్, జంగాల సదాశివుడు, బోనగిరి గంగాధర్ పాల్గొన్నారు.



ప్రభుత్వం ఆదేశించిన లక్ష్యాన్ని పాటించాలి

- కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

ప్రభుత్వం ఆదేశించిన లక్ష్యాలను మిల్లర్లు కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్‌తో కలిసి యాసంగి లక్ష్యంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 యాసంగి సీజన్‌లో 1,43,351.360 మెట్రిక్ టన్నుల దిగుమతి అయిందని, ఇప్పటి వరకు 60శాతం బియ్యం ధాన్యం దిగుమతి అయిందని, మిగిలిన 41,097 మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఉదేశించి ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం.రోజా రాణి, సివిల్ సప్లై డిఎం ప్రసాద్, డి.టి శ్రీనివాసు, దేవా, మిల్లు అధ్యకులు బెల్దీ వెంకన్న, పజ్జూరి జయహరి, పి.దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడారం వెళ్లే భక్తులకు త్రాగు నీటి సౌకర్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్లసమీపంలోని ఆర్టీసీ కాలనీ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై బైపాస్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అండ్ ఆర్యవైశ్య సంఘం లింగాలఘనపురం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేడారం వెళ్లే భక్తులకు త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఎస్ఐ భోగ ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దారం అశోక్, సెక్రటరీ గొడిశాల శివరామకృష్ణ, ట్రెజరర్ మెతుకు అనంతరాములు, వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ప్రమోద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొడితాల సంపత్, రమణ, బెల్డి శ్రీధర్, కటకం రమేష్, వనమాల సతీష్, మండల ఆర్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



గద్దెలపైకి చేరిన సారలమ్మ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ, జిట్టేగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న మల్లన్నగండి సమ్మక్క సారలమ్మ అసలు ఘట్టం మొదలైంది. సారలమ్మ, గోవిందరాజు,పగిడిద్దరాజు బుధవారం గద్దెలపై ఆసీనులయ్యారు.గిరిజన పూజారులు, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, అధికారుల ఆధ్వర్యంలో తీసుకొచ్చారు. వీరి రాకతో జాతర లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్,మార్క శ్రీను, రవీందర్ నాయక్, మారపాక రాములు, యాదగిరి, ఐలోని కిరణ్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు క్లీనర్ల ఆందోళన

నవతెలంగాణ-జనగామ

వేతనాలు పెంచాలని ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు క్లీనర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు డిపో ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేట్టారు. ఆర్టీసీ అద్దె బస్సు యజమానులు తమకు తక్కువ వేతనం ఇచ్చి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈసమ్మెను ప్రారంభించిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్ మా ట్లాడుతూ జనగామ డిపోలో ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు క్లీనర్లు పనిచేస్తున్నారని, వారికి తక్షణమే వేతనాలు పెంచాలని సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు దిగడానికి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణమని పేర్కొన్నారు. డ్రైవర్స్ క్లీనర్స్ సమ్మె చేస్తున్న విషయం తెలుసుకున్న ఆర్టీసీ డిఎం జోత్స్న కొంతమంది డ్రైవర్లను తన చాంబర్లకు పిలుచుకొని సమ్మె విరమించాలని లేకుంటే కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. డీఎం వ్యవహరించిన తీరు సమంజసం కాదన్నారు. యాజమాన్యానికి అనుకూలంగా కాకుండా కార్మికుల పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ఏసీపీ దామోదర్ రెడ్డి ఆర్టీసీ డిపో ఎదుట సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఓనర్లతో చర్చలు జరుపుతామని కార్మికులతో సర్దిచెప్పి యూనియన్ నేతలతో ఓనర్లతో మాట్లాడారు. వేతనాల పెంపు సమస్యల పరిష్కారానికి మార్చి రెండో తేదీన చర్చలు జరిపేందుకు హామీ ఇచ్చి సమ్మెను తాత్కాలికంగా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బి.వెంకట మల్లయ్య కార్మికులకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైర్ బస్సు డ్రైవర్, క్లీనర్స్ (సీఐటీయూ)యూనియన్ అధ్యక్షులు బొనగిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మడికంటి రాజు, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు, నాయకులు చేవెళ్లి కొమరయ్య, బాల్నే రమేష్, జొన్న వెంకట రెడ్డి, వడ్లకొండ సురేష్, చెవుల రాజు, బోడరాజు, దాసరపు భాస్కర్, కన్నెబోయిన బాలరాజు, మెరుగు రాజ్ కుమార్, మామిడాల మహేందర్, ఐలోని రామ్ దయాకర్, వెలిశాల అనిల్ కుమార్, మందపురం నరసింహులు, మాచర్ల అంజనేయులు, కంచర్ల నాగరాజు, మేకల సతీష్, ఉప్పునూతుల సాయికుమార్, యాట కుమార్, నకిర్ల వెంకటేష్, జీడి కంటి యాదగిరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఝాన్సీ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల కేంద్రంలోని ఆకేర్ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన రెండు, జయ్యారం గ్రామానికి చెందిన ఒక ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అవసరాల రీత్యా ఇసుక కావాలంటే ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా చేయాలని సూచించారు. అదేవిధంగా ఉగ్గంపల్లి గ్రామంలో సుమారుగా 20 ట్రిప్పులు గల ఇసుక డంపును ఆర్ఐ వెంకన్నతో కలిసి సీజ్ చేసినట్లు తెలిపారు. నిషేధిత అక్రమ రవాణాలు చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. వీరితో పోలీస్ కానిస్టేబుల్ నరేష్ ఉన్నారు.



మానవత్వం చాటుకున్న భూపాలపల్లి పోలీసులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పురిటినొప్పులతో బాధ పడుతున్న గర్భిణిని సమయానికి ఆస్పత్రికి తంలించి భూపాలపల్లి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. భూపాల పల్లి మండలం కమలాపూర్ నుండి దూదేకులపల్లి వరకు వన్ వే కావడంతో చికెన్ పల్లి గ్రామానికి చెందిన బొడ్డు సమత పురిటినొప్పలతో బాధ పడుతుంది. ఆస్పత్రికి వెళ్లేందుకు వాహనాలు లేకపోవడంతో విషయం తెలిసిన భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆమెను పోలీసు వాహనంలో వైద్య సేవలు అందించేందుకు భూపాలపల్లిలోని ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు పోలీసుల సేవలను అభినందించారు.

తహసీల్దార్ ఎదుట ఐదుగురు బైండోవర్



నవతెలంగాణ-చిట్యాల

గతంలో పొలాల చుట్టూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కరెంటు వైర్లు పెట్టి ప్రమాదాలకు కారణమైన ఐదుగురిని బుధవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు ఎస్సై రమేష్ తెలిపారు. గిద్దెముత్తారం గ్రామానికి చెందిన పప్పుల శంకర్, ఆవుల కొమురయ్య, పాషిగడ్డతండాకు చెందిన లావుడ్యా రాజు, లావుడ్యా తిరుపతి, గుంటూరుపల్లికి చెందిన కోటపాటి సాంబశివరావులను చిట్యాల తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఎవరైనా అడవి పందుల కోసమని పంట పొలాల చుట్టు కరెంటు వైర్లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

జాతర కమిటీకి రాజకీయ సెగ

అనర్హులకు పెద్దపీట వేయడంతో కమిటీ డైరెక్టర్ల అసహనం
ఎమ్మెల్యే మాట మార్చి అవమానించారని ఆవేదన
న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి
జాతర సజావుగా సాగేనా అని సందర్శకుల్లో ఆందోళన



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్య నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీకి రాజకీయ సెగ తగిలింది. జాతర కమిటీ డైరెక్టర్లకు తీవ్ర అవమానం జరిగిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ జోక్యంతో అనర్హులకు పెద్దపీట వేయడంతో జాతర నిర్వహణ సజావుగా సాగేనా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1977 సంవత్సరంలో రెండు గ్రామాలకు చెందిన కొంతమంది సభ్యులుగా డైరెక్టర్లుగా చేరి కొంత రుసుం చెల్లించి సభ్యత్వం పొందారు. చాలా సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు మారినా రాజకీయ పార్టీలకతీతంగా నాటి నుండి నేటి వరకు రెండు గ్రామాలకు చెందిన డైరెక్టర్లు జాతర నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసుకొని సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ఘనంగా నిర్వహించుకున్నారు.

జాతర కమిటీకి రాజకీయ సెగ

ప్రస్తుతం జరుగుతున్న జాతరకు రాజకీయ గ్రహణం పట్టుకుని, అధికార పార్టీ నాయకుల జోక్యంతో జాతర నిర్వహణ ఏర్పాట్లు సజావుగా సాగేలా లేవని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ జాతర నిర్వహణకు గత కొన్ని రోజుల క్రితమే కమిటీ ఏర్పడింది. అయితే మండలంలోని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఈ కమిటీని కాదని దేవాదాయ శాఖ కమిషనర్‌పై ఒత్తిడి తెచ్చి అనర్హుల పేర్లతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేతో అధికార పార్టీ నాయకులు కమిటీ మార్చాలని ఒత్తిడి తీసుకచ్చినట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్యే రెండు గ్రామాలకు చెందిన కొంతమంది సభ్యుల పేర్లు ఎంటర్ చేసి లెటర్ ద్వారా ఎండోమెంట్ అధికారులకు సిఫార్సు చేయడంతో రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ 12మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. ఆ కమిటీలో గతంలో సభ్యత్వం లేని కొంత మంది పేర్లు ఉండటంతో పాత డైరెక్టర్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే మాట మార్చి అవమానించారని ఆవేదన

నిన్నటి వరకు పాత కమిటీ వాళ్లే జరుపుకొండని చెప్పిన ఎమ్మెల్యే మాట మార్చి మమ్మల్ని అవమానించారని న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. అధికార పార్టీ నేతలు కావాలనే పాత డైరెక్టర్‌లను కమిటీ నుండి తీసేసి అవమానించారని ఎమ్మెల్సీ మధుసూదనాచారికి పాత డైరెక్టర్‌లు వివరించారు. దీంతో జాతర సజావుగా జరిగేనా అని జాతరకు వచ్చిన సందర్శకులు ఆశ్చర్యానికి గురయ్యారు.ఏది ఏమైనప్పటికీ జాతరకు రాజకీయ రంగు పులమడంతో జాతర సజావుగా సాగుతోందా లేదా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ కోసం ఉపయోగించే భూమి ముల్కలపల్లి రెవెన్యూ గ్రామ శివారులో ఉంది. దీంతో రెండు గ్రామాల మధ్యన చిచ్చుపెట్టే అవకాశం ఉందని కొంతమంది భావిస్తున్నారు.ఏదేమైనా ఈ సారి జాతర సజావుగా సాగుతోందో లేదా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

మోరంచపల్లి వాసులను అన్నివిధాలా ఆదుకుంటాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
చెంచు కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయిస్తాం
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

మోరంచపల్లి వరద బాధితులను ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గతంలో వరదల వల్ల పాడి పశువులను కోల్పోయిన బాధిత రైతులకు బుధవారం పాడి పశువుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వరదల కారణంగా నష్టం జరిగిన ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామని, వరదల కారణంగా రెండు దఫాల పంటలు పండించక నష్టపోయి బోర్లు, మోటార్లు కూరుకుపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇదే విషయాన్ని సీఎం దష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. భారీ వర్షాల కారణంగా మొత్తం 124 చెరువులు తెగిపోయి చుక్కనీరు నిలువలేని కారణంగా వచ్చే వానాకాలం వరకు ఇందిరా సాగర్ ప్రాజెక్టును నెలకొల్పి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి 124 చెరువులకు మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ వరదల కారణంగా పూర్తిస్థాయిలో ఇళ్లను కోల్పోయిన 18 చెంచు కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. రైతులకు, గ్రామస్తులకు గతంలో సియెస్ఆర్, వరద సాయం కింద ప్రభుత్వ ఇతరత్రా ఆయా ఎన్‌జీఓల ద్వారా నిత్యావసర, నగదు ఇచ్చి ఆదుకున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే జాతరలు కళకళ

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే జాతరలు, పుణ్యక్షేత్రాలు కళకళలాడాయని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం మండలంలోని ములకలపల్లి, మొగుళ్లపల్లి గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం జాతరలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మొగుళ్లపల్లి ములకలపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం ఆవిర్భవించినప్పటి నుండి 20సార్లు జాతర జరిగిన నాటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి పుష్కరాలు, మేడారం లాంటి పండుగలకు భారీగా నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బ్రహ్మాండంగా నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సదయ్య, జిల్లా నాయకులు యార సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువుఅన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గాలి చంద్రమౌళి, రాములు, రాజేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు అరెల్లి రమేష్, దోమ కుంట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : బుధవారం చిట్యాల మండలంలోని వెంచరామి గ్రామ శివారులోని పూరేడు పుట్ట శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్‌ముదిరాజ్ పుల్లూరు సతీష్, కురుమిళ్ల కుమారస్వామి, ఎండీ శంషోద్దీన్, కచ్చు మల్లేష్, శ్రీనివాస్, బొమ్మ శరత్, సంగ రాజేందర్, మాజీ సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు భాషను కాపాడుకోవాలి

ఎంఈఓ రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల

అన్య భాషలు నేర్చుకుంటూ మాతభాష తెలుగును కాపాడుకోవడం మన సంస్కతి అని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు.బుధవారం అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల లో తెలుగు ఉపాధ్యాయులు గడ్డం శంకర్ ఆధ్వర్యంలో మాత భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంఈఓ రఘుపతి పాల్గొని మాట్లాడారు. మధురమైన మాతభాష తెలుగును కాపాడుకుంటే మనల్ని మనం కాపాడుకున్నట్టేనని అన్నారు. సంస్కతి సంప్రదాయాలు కూడా రక్షింపబడతాయని, మన మాతభాషే ఇతర భాషల అధ్యాయానికి పునాది అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటలు, నత్యాలు, కవితలు, పద్యాలు, కవి పరిచయాలు, చిత్రలేఖన విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ కోడెపాక రఘుపతి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమౌళి, సరళ, నీలిమా, కల్పన, ఉస్మాన్ అలీ పాల్గొన్నారు.



పూరేడుగుట్ట జాతరకు బస్సు సౌకర్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వెంచరామి-కురుమపల్లి గ్రామ శివారులోని పూరేడు గుట్టలో జరిగే సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును చిట్యాల మండలం అందుకుతండా గ్రామం వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అదే బస్సులో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జాతర వరకు ప్రయాణం చేశారు. జాతరలో అమ్మ వార్లను దర్శనం చేసుకున్నారు. సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, జాతర కమిటీ సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు జాతర కమిటీ తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన దానవేణి రాజయ్య ఇటీవల మతి చెందాడు. రాజయ్యతో 2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అదజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి స్వామి, వంగ నరేష్, రహీం పాషా, బండి కుమార్, కాసాని మహేందర్, రాజు, కలాస మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీపై సమీక్ష

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీపై వారాంతపు సమీక్షా సమావేశం ఉపాధి హామీ ఏపీవో రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో లేబర్ మొబైలైజేషన్స్, ఆధార్ సీడింగ్, 100రోజులు పూర్తి కావాల్సిన జాబ్ కార్డుదారుల వివరాలు, తదితర విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యో పాపం.. చిన్నారి..

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

అభం శుభం తెలియని చిన్నారి ప్రమాదవశాత్తు అగ్రి ప్రమాదానికి గురైంది. దీంతో సుమారు 40శాతం కాలిన ఆ చిన్నారి మంచానికే పరిమితం అయ్యింది. తండ్రి నిరుపేద కూలీ కావడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్‌కు చెందిన కాజీపేట నరేష్-సుమలత దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరిలో కూతురు గత దీపావళి సమయంలో టపాకాయలు కాలుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శరీరం కాలి తీవ్రగాయాలపాలైంది. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స చేయించినప్పటికీ కోలుకోలేదు. ఒక కాలుకు ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపినట్టు చిన్నారి తల్లీదండ్రులు నరేష్‌సుమలత తెలిపారు. ఆపరేషన్ కోసం రూ.2లక్షలు ఖర్చు అవుతుందని తల్లీదండ్రులు విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం, దాతలు ఆదుకుని ఆపరేషన్ అయ్యేలా సాయం అందించాలని కోరుతున్నారు.



మినీ మేడారం జాతర ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని ములకలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం జాతరను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం ప్రారంభించారు. జాతర ప్రాంగణంలో అర్చ కుడు భైరవభట్ల వెంకటేశ్వం శర్మ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జాతర జెండా ఆవిష్కరించి, అమ్మవారికి మొక్కులు చెల్లించారు. జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు కరీంనగర్ జిల్లా నుండి భక్తజనం వస్తారని తెలిసి భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆలయ ప్రాంగణం రెండు వాగుల మధ్యన ఉండడం గతంలో కురిసిన భారీ వర్షాలకు వరదలు పోటెత్తి పరిసర ప్రాంతం గురికావడంతో ఈ విషయాన్ని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జాతరలో భక్తుల సౌకర్యం కోసం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బుర్ర సదయ్య, మల్సాని నరసింగరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపీడీవో జయశ్రీ, ఎండోమెంట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నాయకులు రాజు, రాము,రమేష్, రఫీ, పున్నం చందర్ రావు,వీరారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమౌళి పాల్గొన్నారు.



గద్దెకు చేరిన సారలమ్మ

మొగుళ్లపల్లి : మండలంలోని ములకలపల్లి-మొగుళ్లపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం జాతరలో భాగంగా బుధవారం సాయంత్రం పూజారులు ప్రత్యేక పూజలు చేసి గద్దెకు తీసుకువచ్చి అమ్మవారిని గద్దెపై ప్రతిష్టించారు. ఉత్సవ విగ్రహాలకు పూజారులు ధనసరి సాంబారావు గట్టయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని డప్పు చప్పుళ్ల, పూనకాలు శివసత్తుల మధ్య సాంప్రదాయ బద్ధంగా పూజారులు గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



అజ్మతుల్లాకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అజ్మతుల్లా హుస్సేన్‌కు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సిరాజ్ హుస్సేన్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మతిన్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్‌తో కలిసి వారు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని, అజ్మతుల్లా హుస్సేన్ బాధ్యతలు చేపట్టడం హర్షనీయమన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వాహనాలను తనికీ చేశారు. ధ్రువీకరణ లేని వాహన దారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. వాహనాల తనిఖీల్లో ఎస్సైరాజేష్, పోలీసులు సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణాను నిర్మించాలి

పేదలకు వైద్య సేవలందించడం అదృష్టంగా భావించాలి
ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి నర్సులు సారధులు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో నూతనంగా నియామకమైన 203 మంది నర్సులకు ఏర్పాటు చేసిన దిశా నిర్దేశం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్సుల సేవలు ఎంతో విలువైనవని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేదల దేవాలయాలని, వైద్యసేవల్లో ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజల పట్ల సానుకూలంగా ఉండాలని, వ్యాధితో బాధపడుతున్న వారు ఏదైనా ఇబ్బంది కలిగించినా ఓపికతో సేవలు అందించి వారి ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఆసుపత్రికి రేడియాలజిస్టు, రేడియో టెక్నిషియన్, ప్రసూతి వైద్యులను నియమిస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలందించడం అదష్టంగా భావించాలని, మారుమూల ప్రాంతాల నుండి వైద్యం కొరకు వచ్చే ప్రజలను గౌరవించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్ కుమార్, స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు వస్తున్న వారికి పోలీసులు సహకరించాలి

ఎస్సై మాధవ్‌గౌడ్



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

ముల్కలపల్లి గ్రామాల మధ్య జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు వస్తున్న భక్తులు పోలీస్ వారి సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై మాధవ్‌గౌడ్ కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. పరకాల, చిట్యాల నుంచి వస్తున్న వెహికల్స్ మొగుళ్లపల్లి రైతువేదిక దగ్గర, బంగ్లపల్లి, వేములపల్లి నుండి వస్తున్న వెహికల్స్ వాగు పక్కన గల నిర్దేశించిన స్థలంలో, జమ్మికుంట నుండి వస్తున్న వెహికల్స్ ములకలపల్లి శివారులో నిర్దేశించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. రోడ్ మీద వెహికల్స్ ఆపకూడదన్నారు. వాగులో వాటర్ ఉన్నందున చిన్న పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని జాతరలో దొంగలు సంచరించే అవకాశం ఉందన్నారు. మహిళలు విలువైన అబరణాలు ధరించకూడదని చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. జాతర సమయంలో పోలీసులు సందర్శకులకు అందుబాటులో ఉంటారని, ఏమైనా ఆపద ఉంటే పోలీస్ కంట్రోల్ రూంలో సమాచారం అందించాలని సూచించారు.

సిరివంచ నుంచి మేడారంకు 30 బస్సు సర్వీసులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కాలేశ్వరం- మహారాష్ట్రలోని సిరివంచ నుండి మేడారం వెళ్లే సందర్శకుల సౌకర్యార్థం 30 ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్టు భూపాలపల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు.సందర్శకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించినట్టుఆయన తెలిపారు.

నవతెలంగాణ

తెలంగాణ కుంభమేళా. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర

శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహా జాతర

దృశ్యమాలిక

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం సారలమ్మ రాకతో తొలిఘట్టం ముగిసింది. తెలంగాణ రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి సందర్శకులు లక్షల సంఖ్యలో మేడారంక సందర్శనకు రావడంతో మేడారం జనసంద్రంగా మారింది. జంపన్న వాగు వద్ద పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు క్యూలైన్‌లో చేరుకుని బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివాసీ డప్పుచప్పులు, ఆదివాసీ సాంస్కృతికసాంప్రదాయ న్యాత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గిరిజన మ్యూజియంతోపాటు ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు. తండాపోతండాలుగా జనం తరలిరావడంతో మేడారం గద్దెల ప్రాంగణంతోపాటు పరిసరాలు, రహదారులు అన్ని కిక్కిరిసిపోయాయి.

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి/గోవిందరావుపేట


మేడారంలో మంత్రి పర్యటన


స్వచ్ఛతే మా ధ్యేయం.. పారిశుద్ధ్య కార్మికులు


జలకళను సంతరించుకున్న జంపన్న వాగు


పొట్టకూటి కోసం.....


ఎదురుకోళ్ల మొక్కులు...


ఎదురుకోళ్ల మొక్కులు...














విడిదికోసం సిద్ధంగా...


అలరించిన ఆదివాసీ నృత్యాలు


కుటుంబ సమేతంగా...


మంత్రి దనసరి సీతక్క ప్రత్యేక మొక్కులు


సందర్శకులకు సూచనలిస్తున్న అధికారులు


క్యూలైన్లలో సందర్శకులు


పిల్లలతో మేడారానికి...



మెక్కులు తీర్చుకునేందుకు బంగారం(బెల్లం)తో ..

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8





ములుగు

21 నుంచి 24 వరకు

మేడారం మహాజాతర

గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com



జంపన్నవాగులో జలకాలాడుతూ..



సల్లంగ సూడమ్మ....

తెలంగాణ కుంభమేళా. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర

శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహా జాతర

దృశ్యమాలిక



పుణ్య స్నానాలు ఆచరిస్తూ...



పోటెత్తిన సందర్శకులు



జనసంద్రంగా మారిన మేడారం



సందడిగా మారిన జంపన్నవాగు



గద్దెల వద్ద క్యూలైన్లలో ...



జంపన్నవాగు వద్ద కిటకిట



ఓడిబియ్యంతో గద్దెల చెంతకు...





శివసత్తుల పూనకాలు...



ఎత్తు బంగారంతో...



యువత కోలాహలం



జంపన్నవాగులో మహిళ పూనకం





నుదుటున తిలకందిద్దుతూ...



బెల్లం దుకాణం వద్ద సందడి

ఘనంగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కేంద్రంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, కుందారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుసరి గణపతి, శ్రీధర్, నాగేందర్, బి.రాజు, గవ్వల మల్లేష్, కాటం కుమార్, కారంపూడి చంద్రయ్య, కేమిడి యాదగిరి, జెగ్గం ఆనంద్, బుషిగంపల ఆంజనేయులు, మధు, వట్టిపల్లి సంపంత్, జంపన్న, కెమిడీ వెంకటేష్, గోపాలదాసు ఉపేందర్,మల్లారెడ్డి, విఠల్, మబ్బు కర్ణాకర్, గాదెపాక విష్ణు, పెంటయ్య, కుంటి నర్సయ్య, ఓరుగంటి రాజు, బెల్లంకొండ ప్రణయ్, ఆశిష్ బబ్లూ, ప్రశాంత్, లక్ష్మణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

- **టి.శాంత కుమారి అడిషనల్ డీఆర్డీఓ**

నవతెలంగాణ-నెల్లికుదురు



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14 వ విడత సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక నిర్వహించినట్లు అడిషనల్ డిఆర్డిఓ టి.శాంతకుమారి తెలిపారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1-7-2021 నుండి 31-3-2023 వరకు ఈజీఎస్ పనుల కింద నిర్వహించిన వాటిని సోషల్ ఆడిట్ గ్రామాలలో నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో ఈ 14వ వేడుక సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. 9 గ్రామాల్లో సోషల్ ఆడిట్ నిర్వహించగా మొత్తం తొమ్మిది గ్రామాల కలిపి 3,09,848 రూపాయలను రికవరీకి రాశామని అన్నారు.ఈకార్యక్రమంలో ఏవిఓయాకూబ్, అంబుడ్స్ మాన్ బి.ఆదాద్, ఎస్టియం ఈ.వేణు, ఎస్ఆర్ పి.నరసయ్య, ఎంపీడీవో శేషాద్రి, ఏపీవో మాధవి, టిఏలు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రఘునాథపల్లి

టీఎస్ యూటీఎఫ్ రఘునాథపల్లి మండలాధ్యక్షునిగా చిదురాల నాగరాజం, ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి జంపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి పరిశీలకులుగా పి.ఇన్నారెడ్డిలు వ్యవహరించారు. మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా ఏ.శ్రీనివాసులు, ఎం.కౌన్సల, కోశాధికారిగా బి.పవన్ కుమార్, కార్యదర్శులుగా భాస్కరాచారి, నరసింహులు, విజయ, వినోద, వెంకటేశ్వర్లు, చక్రధర్‌లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి జంపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెంకట్ రెడ్డి మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ**

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని నారబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రెంటల వెంకటరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గుండెపోటుతో వెంకటరెడ్డి మంగళవారం మృతి చెందడంతో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి బుధవారం వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించి, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో వెంకటరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశాడని తెలిపారు. వెంకట్ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అండగా ఉంటారని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నారబోయిన గూడెం కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుడు ప్రభాకర్, వావిలాల కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు కోల వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి : వనజ

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, జీనత్ కేసర్, కాలేజ్ కోఆర్డినేటర్ స్నేహలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రూహీన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీ పనులు వేగవంతం చేయాలి : ఎంపీడీవో జి.రేవతి

నవతెలంగాణ-మరిపెడ

గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులను వేగవంతం చేయాలని మరిపెడ ఎంపీడీవో జి.రేవతి అన్నారు. బుధవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను, నర్సరీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పరిశీలించారు. గుండెపుడి పల్లె ప్రకృతి వనాన్ని ఆమె సందర్శించి అభినందించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించింది. ఆమె వెంట ఏపీవో మంగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు నరేష్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలి : అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికలవిధులపై అధికారులు సిబ్బంది అవగాహన పెంచుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధుల పట్ల అవగాహన పెంచుకునేందుకు సంబంధిత నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యతలు అత్యంత కీలకమని, పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు సెక్టోరల్ అధికారుల బాధ్యతలు ఉంటాయన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ప్రోసిడింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ నిర్వహించే తీరును పరిశీలించాలన్నారు. అదే విధంగా కౌంటింగ్ పూర్తై ఫలితాలు వెలువరించే వరకు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. సి-విజిల్ యాప్‌కు మరో యాప్ అనుసంధానించి నందున ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం(ఈఎస్ఎంఎస్) యాప్‌పై అవగాహన పొందాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం స్టాటిస్టికల్ సర్వా లెన్స్ టీం వీడియో సర్వా లెన్స్ టీంల విధులను తెలియజేస్తూ ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరమన్నారు. మీడియా మానిటరింగ్ కమిటీ విధులను తెలియజేస్తూ ఆపెండిక్స్ ఏ, బిలపై అవగాహన పొందాలని డిపిఆర్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్‌సిసి నోడల్ అధికారి నర్మద, ఎన్నికల ఎక్స్పెండిచర్ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్నికల శిక్షణ అధికారులు రాములు, ప్రవీణ్, సెక్టోరల్, ఎఫ్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్టి అధికారులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గార్ల



గ్రామీణా వికాస్ బ్యాంక్‌లో ఖతాదారులు తీసుకున్న వడ్డి రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అందిస్తున్న వడ్డి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ సిహెచ్ సాయి కిరణ్ సూచించారు. స్థానిక ఏపీజీవీబీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎం.ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఆర్థిక అక్షరాసత్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు నందు తక్కువ వడ్డీకే రుణాలు అందించటం జరుగుతుందని, డైరీ, కోళ్ల, ఫిషరీ ఫామ్, కోల్డ్ స్టోరేజ్, హార్వెస్టర్ మొదలగు వాటికి రుణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులకు బ్యాంకు అందించే ప్రమాద భీమా పథకాల్లో అర్హులైన ఖాతాదారులు చేరాలని కోరారు. ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో 1000 రూపాయలతో 20 లక్షల ప్రమాద భీమా, 3లక్షల ఆరోగ్య భీమా ఉందని చెప్పారు. అపరిచిత వ్యక్తులు చేసే మోసపూరిత ఫోన్ కాల్స్ సమాచారం అందిచవద్దని ఖాతాదారులకు సూచించారు. కెయస్ రూరల్ కళాజాత బృందం ద్వారా బ్యాంకు అందించే సేవలైన జన్‌దన్ యోజన, మొబైల్ బ్యాంకింగ్ ఆన్ లైన్ సేవలు, బ్యాంకుమిత్ర సేవలు, వ్యవసాయ రుణాలు, మహిళా సంఘాల రుణాలు, డిపాజిట్స్, గోల్డ్ లోన్స్, బ్యాంకు అందించే భీమా పథకాలు, సైబర్ నేరాల పై మ్యాజిక్ షో జానపద గేయాలు ద్వారా ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బ్యాంకు మిత్ర జి.మంజుల, రైతులు కెయస్ రూరల్ ప్రతాప్, అరవింద్, ఖాతాదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పాలకుర్తిలో ప్రజావేదిక

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై నేడు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామాజిక ప్రజా వేదిక మండల సభను నిర్వహిస్తున్నామని పాలకుర్తి ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. బుధవారం ఉపాధి హామీ ఎపిఓ అంబాల మంజులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రజావేదిక కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ హాజరవుతున్నారని, మండలంలోని ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు, ఉపాధి కూలీలు హాజరుకావాలని తెలిపారు.

రవిచంద్ర నియామకం హర్షణీయం

నవతెలంగాణ-పాలకుర్తి



రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు రవిచంద్ర రెండవసారి నియామకం కావడం హర్షనీయమని మున్నూరు కాపు సంఘం పాలకుర్తి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ వీరమల్ల రాజు అన్నారు. బుధవారం రాజు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ మున్నూరుకాపు సంఘానికి ప్రాధాన్యతనిస్తూ వద్దిరాజు రవిచంద్రకు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులకు బీఆర్ఎస్ ప్రత్యేక గుర్తింపునిస్తూ రవిచంద్రను రాజ్యసభకు ఎంపిక చేయడం మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు.



వాణి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని వాణి హై స్కూలులో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులు భోధించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఉన్నత తరగతులు భోదించిన వారిలో ప్రథమ బహుమతి కామిడి వర్షిణి, ద్వితీయ బహుమతి కె.బబిత, భాషా పండితుల విభాగంలో రాయగిరి లక్ష్మి ప్రసన్న ప్రథమ, రీనా బేగం ద్వితీయ బహుమతి, ప్రైమరీలో జి. వర్షిత ప్రథమ, యన్.మాధురి, భాషా పండితులలో పి.మధుప్రియ ప్రథమ, కే. అఖిరానందన్ ద్వితీయ బహుమతులు పొందారు. ప్రీప్రైమరీలో ప్రథమ, ద్వితీయ ఎస్.శ్రీవల్లి, జ్యోతి వైష్ణవి పొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా ఆలూరి వర్షిత డీఈవోగా షరీకా, ఎంఈవోగా హర్ష వర్ధన్, న్యాయ నిర్ణేతలుగా గౌస్, బాబు, ప్రవీణ్ వ్యవహరించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల



మార్చిలో జరిగే పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఏక్ మత్రో, రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతిభచూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వినోద్ నాయక్, మాలోత్ కిషోర్ నాయక్, బానోత్ చిట్టిబాబు, మాలోత్ శ్రీను, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యం.శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, కేఎస్‌కే చార్యులు, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్-జనగామ
గురువారం | ఫిబ్రవరి 22, 2024 | www.navatelangana.com

ఘనంగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కేంద్రంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, కుందారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుసరి గణపతి, శ్రీధర్, నాగేందర్, బి.రాజు, గవ్వల మల్లేష్, కాటం కుమార్, కారంపూడి చంద్రయ్య, కేమిడి యాదగిరి, జెగ్గం ఆనంద్, ఋషిగంపల ఆంజనేయులు, మధు, వట్టిపల్లి సంపంత్, జంపన్న, కెమిడీ వెంకటేష్, గోపాలదాసు ఉపేందర్,మల్లారెడ్డి, విఠల్, మబ్బు కర్ణాకర్, గాదెపాక విష్ణు, పెంటయ్య, కుంటి నర్సయ్య, ఓరుగంటి రాజు, బెల్లంకొండ ప్రణయ్, ఆశిష్ బబ్లూ, ప్రశాంత్, లక్ష్మణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

- టి.శాంత కుమారి అడిషనల్ డీఆర్డీఓ

నవతెలంగాణ-నెల్లికుదురు



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14 వ విడత సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక నిర్వహించినట్లు అడిషనల్ డిఆర్డిఓ టి.శాంతకుమారి తెలిపారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1-7-2021 నుండి 31-3-2023 వరకు ఈజీఎస్ పనుల కింద నిర్వహించిన వాటిని సోషల్ ఆడిట్ గ్రామాలలో నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో ఈ 14వ వేడుక సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. 9 గ్రామాల్లో సోషల్ ఆడిట్ నిర్వహించగా మొత్తం తొమ్మిది గ్రామాల కలిపి 3,09,848 రూపాయలను రికవరీకి రాశామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏవిఓయాకూబ్, అంబుడ్స్ మాన్ బి.ఆదాద్, ఎస్టియం ఈ.వేణు, ఎస్ఆర్ పి.నరసయ్య, ఎంపీడీవో శేషాద్రి, ఏపీవో మాధవి, టిఏలు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రఘునాథపల్లి

టీఎస్ యూటీఎఫ్ రఘునాథపల్లి మండలాధ్యక్షునిగా చిదురాల నాగరాజం, ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి జంపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి పరిశీలకులుగా పి.ఇన్నారెడ్డిలు వ్యవహరించారు. మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా ఏ.శ్రీనివాసులు, ఎం.కౌన్సల, కోశాధికారిగా బి.పవన్ కుమార్, కార్యదర్శులుగా భాస్కరాచారి, నరసింహులు, విజయ, వినోద, వెంకటేశ్వర్లు, చక్రధర్‌లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి జంపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెంకట్ రెడ్డి మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని నారబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రెంటల వెంకటరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గుండెపోటుతో వెంకటరెడ్డి మంగళవారం మృతి చెందడంతో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి బుధవారం వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించి, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో వెంకటరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశాడని తెలిపారు. వెంకట్ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అండగా ఉంటారని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నారబోయిన గూడెం కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుడు ప్రభాకర్, వావిలాల కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు కోల వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి : వనజ

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, జీనత్ కేసర్, కాలేజ్ కోఆర్డినేటర్ స్నేహలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రూహీన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీ పనులు వేగవంతం చేయాలి : ఎంపీడీవో జి.రేవతి

నవతెలంగాణ-మరిపెడ

గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులను వేగవంతం చేయాలని మరిపెడ ఎంపీడీవో జి.రేవతి అన్నారు. బుధవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను, నర్సరీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పరిశీలించారు. గుండెపుడి పల్లె ప్రకృతి వనాన్ని ఆమె సందర్శించి అభినందించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించింది. ఆమె వెంట ఏపీవో మంగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు నరేష్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలి : అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికలవిధులపై అధికారులు సిబ్బంది అవగాహన పెంచుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధుల పట్ల అవగాహన పెంచుకునేందుకు సంబంధిత నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యతలు అత్యంత కీలకమని, పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు సెక్టోరల్ అధికారుల బాధ్యతలు ఉంటాయన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ప్రోసిడింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ నిర్వహించే తీరును పరిశీలించాలన్నారు. అదే విధంగా కౌంటింగ్ పూర్తై ఫలితాలు వెలువరించే వరకు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. సి-విజిల్ యాప్‌కు మరో యాప్ అనుసంధానించి నందున ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం(ఈఎస్ఎంఎస్) యాప్‌పై అవగాహన పొందాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం స్టాటిస్టికల్ సర్వా లెన్స్ టీం వీడియో సర్వా లెన్స్ టీంల విధులను తెలియజేస్తూ ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరమన్నారు. మీడియా మానిటరింగ్ కమిటీ విధులను తెలియజేస్తూ ఆపెండిక్స్ ఏ, బిలపై అవగాహన పొందాలని డిపిఆర్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్‌సిసి నోడల్ అధికారి నర్మద, ఎన్నికల ఎక్స్పెండిచర్ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్నికల శిక్షణ అధికారులు రాములు, ప్రవీణ్, సెక్టోరల్, ఎఫ్ఎస్‌టి, వీఎస్‌టి, ఎస్ఎస్‌టి అధికారులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గార్ల



గ్రామీణా వికాస్ బ్యాంక్‌లో ఖతాదారులు తీసుకున్న వడ్డి రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అందిస్తున్న వడ్డి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ సిహెచ్ సాయి కిరణ్ సూచించారు. స్థానిక ఏపీజీవీబీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎం.ప్రేమ్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఆర్థిక అక్షరాసత్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు నందు తక్కువ వడ్డీకే రుణాలు అందించటం జరుగుతుందని, డైరీ, కోళ్ల, ఫిషరీ ఫామ్, కోల్డ్ స్టోరేజ్, హార్వెస్టర్ మొదలగు వాటికి రుణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులకు బ్యాంకు అందించే ప్రమాద భీమా పథకాల్లో అర్హులైన ఖాతాదారులు చేరాలని కోరారు. ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో 1000 రూపాయలతో 20 లక్షల ప్రమాద భీమా, 3లక్షల ఆరోగ్య భీమా ఉందని చెప్పారు. అపరిచిత వ్యక్తులు చేసే మోసపూరిత ఫోన్ కాల్స్ సమాచారం అందిచవద్దని ఖాతాదారులకు సూచించారు. కెయస్ రూరల్ కళాజాత బృందం ద్వారా బ్యాంకు అందించే సేవలైన జన్‌దన్ యోజన, మొబైల్ బ్యాంకింగ్ ఆన్ లైన్ సేవలు, బ్యాంకుమిత్ర సేవలు, వ్యవసాయ రుణాలు, మహిళా సంఘాల రుణాలు, డిపాజిట్స్, గోల్డ్ లోన్స్, బ్యాంకు అందించే భీమా పథకాలు, సైబర్ నేరాల పై మ్యాజిక్ షో జానపద గేయాలు ద్వారా ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బ్యాంకు మిత్ర జి.మంజుల, రైతులు కెయస్ రూరల్ ప్రతాప్, అరవింద్, ఖాతాదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పాలకుర్తిలో ప్రజావేదిక

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై నేడు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామాజిక ప్రజా వేదిక మండల సభను నిర్వహిస్తున్నామని పాలకుర్తి ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. బుధవారం ఉపాధి హామీ ఎపిఓ అంబాల మంజులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రజావేదిక కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ హాజరవుతున్నారని, మండలంలోని ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు, ఉపాధి కూలీలు హాజరుకావాలని తెలిపారు.

రవిచంద్ర నియామకం హర్షణీయం

నవతెలంగాణ-పాలకుర్తి



రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు రవిచంద్ర రెండవసారి నియామకం కావడం హర్షనీయమని మున్నూరు కాపు సంఘం పాలకుర్తి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ వీరమల్ల రాజు అన్నారు. బుధవారం రాజు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ మున్నూరుకాపు సంఘానికి ప్రాధాన్యతనిస్తూ వద్దిరాజు రవిచంద్రకు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులకు బీఆర్ఎస్ ప్రత్యేక గుర్తింపునిస్తూ రవిచంద్రను రాజ్యసభకు ఎంపిక చేయడం మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు.



వాణి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని వాణి హై స్కూలులో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులు భోధించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఉన్నత తరగతులు భోదించిన వారిలో ప్రథమ బహుమతి కామిడి వర్షిణి, ద్వితీయ బహుమతి కె.బబిత, భాషా పండితుల విభాగంలో రాయగిరి లక్ష్మి ప్రసన్న ప్రథమ, రీనా బేగం ద్వితీయ బహుమతి, ప్రైమరీలో జి. వర్షిత ప్రథమ, యన్.మాధురి, భాషా పండితులలో పి.మధుప్రియ ప్రథమ, కే. అఖిరానందన్ ద్వితీయ బహుమతులు పొందారు. ప్రీప్రైమరీలో ప్రథమ, ద్వితీయ ఎస్.శ్రీవల్లి, జ్యోతి వైష్ణవి పొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా ఆలూరి వర్షిత డీఈవోగా షరీకా, ఎంఈవోగా హర్షవర్ధన్, న్యాయ నిర్ణేతలుగా గౌస్, బాబు, ప్రవీణ్ వ్యవహరించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల



మార్చిలో జరిగే పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఏక్ మత్రో, రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతిభచూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వినోద్ నాయక్, మాలోత్ కిషోర్ నాయక్, బానోత్ చిట్టిబాబు, మాలోత్ శ్రీను, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యం.శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, కేఎస్‌కే చార్యులు, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎంకు హీమోఫిలియా ఫ్యాక్టర్ ఇంజెక్షన్లు పంపిణీ చేసిన విద్యార్థులు



నవతెలంగాణ-సుబేదారి

హిమోఫిలియా సొసైటీ వరంగల్ చాప్టర్ వారు హిమోఫిలియా ఫెడరేషన్ సహకారంతో హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్షా సమయాల్లో ఎలాంటి రక్త స్రావాలు కాకుండా ఉండేందుకు యాంటీ హిమోఫిలియా ఫ్యాక్టర్ 8, 9 ఇంజెక్షన్లు, రూ.2 లక్షల రూపాయల విలువగల మందులను ఉచితంగా ఐదుగురు విద్యార్థులకు ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ వల్పదాసు చంద్రశేఖర్, డాక్టర్ వైద్యం గౌతమ్, డాక్టర్ అంబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిమోఫిలియా సొసైటి వరంగల్ చాప్టర్ సభ్యులు సుమన్ కుమార్,జనరల్ సెక్రటరీ,వైస్ ప్రెసిడెంట్ నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విద్యార్థులకు ఇంజక్షన్స్ రావడానికి ముఖ్య కారణమైన సూపర్ ఇండెంట్ డాక్టర్ వాల్పదాసు చంద్రశేఖర్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

వైద్యం గౌతమ్, డాక్టర్ అంబి శ్రీనివాస్ ధన్యవాదములు కు తెలిపారు. మార్చిలో జరిగే పదవ తరగతి విద్యార్థులకు కూడా హిమోఫియా ఫ్యాక్టర్లను ఇంజక్షన్ ఉచితంగా పంచడం జరుగుతుందని నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు.

రిజర్వేషన్‌ల సాధనకై ఐక్య కార్యాచరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ నుమెపా రాష్ట్ర కమిటీ మధు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల చిరకాల వాంఛ బి సి డి నుండి బీసీ ఏలోకి మార్చాలని అందుకోసం అన్ని ముదిరాజు సంఘాలతో ఐక్య కాలచరణ చేసి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరుత వెంకటేశ్వర్లు,నీరటి రాజు, దుండి అశోక్,నీరటి రాఘవేంద్ర, శేకర్, గైరబోయి మహేందర్,గుంటుక రమేశ్, మట్టెపల్లి రమేశ్, వివిధ జిల్లాల నాయకులు అమ్మ గారి శ్యామ్, వినోద్, కోల కరుణాకర్, నాయిని కష్ణ, ఆంజనేయులు, రాజేశం, కష్ణ, వీరన్న, సురేష్, వెంకన్న, చెన్నయ్య ముదిరాజ్ లు పాల్గొన్నారు.

సిద్ధార్థ స్కూల్‌కు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు,పాఠశాల కరస్పాండెంట్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షల్లో పి, శశాంక్ 7వ తరగతిలో మ్యాథ్స్ సబ్జెక్టులో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు, ఎస్ అక్షయ 8వ తరగతి మ్యాథ్స్ సబ్జెక్టు లో జిల్లాస్థాయి రెండో ర్యాంకు, ఏ, అనీష్ 8వ తరగతి సైన్స్ లో జిల్లాస్థాయి రెండో ర్యాంకు, మరియు కన్సిలేషన్ బహుమతుల్లో ఎస్ రామ్ చరణ్ 9వ తరగతి, ఎం తరుణ్ 9వ తరగతి, పి వైశాలి 7వ తరగతి, జి హర్షవర్ధన్ 5వ తరగతి, ఆర్ కిషోర్ 4 వ తరగతి లలో అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు.

ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డి, ఎస్ఆర్ఎఫ్ కో- ఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయ బందం విద్యార్థులను అభినందించారు.

రైతు క్షేత్ర స్థాయి ప్రదర్శన



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని జల్లి గ్రామంలో విల్లోవూడ్ కెమికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు క్షేత స్థాయి ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విల్లోవూడ్ కెమికల్స్ లిమిటెడ్ డి ఈ క్రాంతి కుమార్, టీఎం కుమార్ మాట్లాడుతూ ధరవత్ బాలు తాము సాగుచేస్తున్న 5 ఎకరాల వరి పొలంలో మోగి పురుగు నియాత్రణ, నూతన పిలకల కోసం ఎక్స్ఓటీకా గంట గుళికలను వాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ నాంపేల్లి అనిల్, స్థానిక డీలర్లు రైతులు పాల్గొన్నారు.

మహా జాతరకు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-సుబేదారి

మన ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర (తెలంగాణా కుంభమేళా) సందర్భంగా మన 6 జిల్లాలు హనుమకొండ ,వరంగల్, మహబూబాబాద్, జయ శంకర్ భూపాలపల్లి ,జనగామ ,ములుగు జిల్లాలకు కనీసం 23 శుక్ర వారం ఒక రోజు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ రెవెన్యూఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కూడా వారి భార్యా పిల్లలతో తల్లులను దర్శించు కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీఆర్ఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా రామారావు

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా సర్వాపురంకు చెందిన చౌల్ల రామారావును ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావుకు, జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

విరిసిన మమ్మీల్లారీయ అల్బిలనాట

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన వన ప్రేమికుడు కోమనేని రఘు ప్రకతి వనంలో మెక్సికో కు చెందిన కాక్టీసీ జాతి మొక్క మమ్మిల్లారియా అల్బిలనాట మొక్క మొదటిసారిగా పువ్వు పూసింది. ఈ మొక్క రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతంలో పెరుగుతుందని రఘు తెలిపారు. అప్పుడప్పుడు కొమ్మలను ప్రదర్శిస్తూ, ఆకర్షణీయమైన కార్మైన్ పువ్వులను కలిగి ఉంటుందనీ అన్నారు. ఈ మొక్కను 2018 లో రాజస్థాన్ నుండి తెప్పించడం జరిగిందనీ, 6 ఏళ్ల తరువాత బుధవారం మొట్టమొదటి అరుదైన పుష్పాన్ని పోసిందని అన్నారు. ఈ పుష్పాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామస్తులు తరలివచ్చినట్లు రఘు తెలిపారు.

ప్రతీ ఆసుపత్రి నిబంధనల మేరకే సేవలందించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకొని,రిజిస్ట్రేషన్ నిబంధనల ప్రకారమే ప్రజలకు సేవలందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో 'తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ యాక్ట్' కింద ప్రైవేట్ హాస్పిటల్ 'అప్రూవల్ మరియు మెటర్నల్ డెత్ సర్వేలెన్స్ రిపోర్ట్' పైన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. సమావేశంలో భాగంగా ఆరు క్లినిక్ లు హాస్పిటల్స్‌ను ఆమోదించడం జరిగినది. మెటర్నల్ డెత్ సర్వేలెన్సు ఆడిట్ పైన నిర్దేశించిన కమిటీ మెంబర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కలిసి నిర్వహించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు సరియైన ఆరోగ్య విద్య బోధించి ఎలాంటి మాత మరణాలు , శిశు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ గర్భిణీగా ఆసుపత్రిలో నమోదుచేసుకున్న వెంటనే వారికి అందించవలసిన సేవలపై వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం సేవలందించాలని కోరారు. ఐసిడిఎస్ శాఖ నుండి అందించే న్యూట్రిషన్ ఫుడ్, ఎంసిహెచ్ న్యూట్రిషన్ ఫుడ్ ను అందించి గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై తగు శ్రద్ధలు తీసుకోవాలి, అలాగే వారిని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని కోరారు. ప్రైవేటు హాస్పిటల్ యజమాన్యం గర్భవతి కి, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ద్వారా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని, అనవసర మైన సిసెక్షన్ ఆపరేషన్ లు చేయకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ని ఎం సి హెచ్ పోర్టల్ లో నమోదు చేసి వారికి గర్భం ధరించిన సమయంలో నాలుగు సార్లు పరీక్షలు నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాత సూదులు, రక్తవృద్ధి కొరకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు , పౌష్టిక ఆహారం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ మరియు వైద్య ఆరోగ్య శాఖల నుండి అందిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఏమైనా సమస్యలు ఉండి రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే ప్రత్యేకంగా వారికి వైద్య ఆరోగ్యశాఖ నిపుణుల ద్వారా పరీక్షల నిర్వహించి మాతా శిశు ఆరోగ్యం బాగుండేటట్లు సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పద్మశ్రీ, సికె ఎం, సిఎస్సి వర్ధన్నపేట, డిహెచ్ నర్సంపేట, సూపర్డెంట్లు డాక్టర్ నిర్మల, డాక్టర్ నరసింహస్వామి, డాక్టర్ మనోజ్ లాల్, పోలీస్ డిపార్ట్మెంట్ సీఐలు, నోడల్ నోడల్ అధికారులు అనిల్ కుమార్, విజయలక్ష్మి ,వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మేడారం ప్రయాణికులపట్ల ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం

టెంటుకింద ఆర్టీసీ అధికారులు - మండుటెండలో ప్రయాణీకులు

ప్రయాణికులపై కనీస మౌలిక సదుపాయాలు కల్పించని వైనం

ఆల్ ఈజ్ వెల్ సౌకర్యాలు కల్పిస్తాం. ఆర్టీసీ డీఎం రవిచందర్

నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్ర కుంభమేళ మహా జాతర మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను భక్తులు దర్శించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి మేడారంకు మేడారం జాతర భక్తుల ప్రయాణికులను వారి గమ్యస్థానం నుండి మేడారం జాతరకు సురక్షితంగా గమ్యం చేరే విధంగా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికార ప్రభుత్వం ఆదేశిస్తే అందుకు విరుద్ధంగా ప్రయాణికులకు చాలి చాలని సౌకర్యాలతో ఆర్టీసీ అధికారులు మామ అనిపించారని ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అరకొరగా వేసిన టెంట్లతో భక్తులు కు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు టికెట్లు తీసుకోవడానికి క్యూలైన్ ఏర్పాటు చేసి పట్టించుకోకపోవడంతో ఉదయం 10 గంటలకే ఎండ వేడెక్కడంతో క్యూ లైన్ లో నిలుచున్న భక్తులకు ఎండతో తీవ్ర ఇబ్బందులు అవస్థలు పడుతున్న సంఘటనలు సైతం ఎదురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సందర్భాలు లేకపోలేదు. ఈ సందర్భంలో కొంతమంది ఆర్టీసీ అధికారులు భక్తులు ప్రయాణికులు క్యూ లైన్‌లకు టెంట్ ఏర్పాటు చేయవచ్చు కదా అడుగుతే అది అంతే సౌకర్యాలు కల్పించాం. అంతటితో సరిపెట్టుకోండి అంటూ వారు పైనే చిరుబురులాడడంతో చేసే గత్యంతరం ఏమి లేక ఎండలోనే క్యూలో నిలుచుండి టిక్కెట్లు తీసుకున్న పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు వాపోతున్నారు. మేడారం బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ సిబ్బంది ఇష్టరాజ్యంతో వ్యవహరిస్తున్న తీరు ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ప్రభుత్వం మహాలక్ష్మితో ఆర్టీసీ ఉచిత ప్రయాణం అంటూ మేడారం జాతరకు వెళ్లే భక్తులకు మంచి సౌకర్యం కల్పించిన ఆర్టీసీ అధికారులు సిబ్బంది మాత్రం వారి ధోరణి వారిదే .ఇప్పటికైనా అధికార ప్రభుత్వం కేటాయించిన నిధులతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని



ప్రయాణికులు, భక్తులు వేడుకుంటున్నారు.

టికెట్ల కోసం ఎండలో ఉండాల్సిన దుస్థితి :

బాలాజీ రవీందర్ ప్రయాణికుడు .



పరకాల ఆర్టీసీ డిపో యాజమాన్యం మేడారం జాతరకు వెళ్లే ప్రాంగణంలో అరకుర వసతులతో పాటు ఎండలో క్యూ లైన్ లో ఉండే టిక్కెట్లు పొందాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా ఎండ నుండి ఉపశమనం పొందేలా ప్రయాణికులకు భక్తులకు చలువ పందిర్లు లేదా టెంట్ ను ఏర్పాటు చేయాలి

ఆల్ ఈజ్ వెల్ ...సౌకర్యాలు కల్పిస్తాం :

రవిచందర్, ఆర్టీసీ డిపో మేనేజర్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మేడారం మహా జాతరకు పరకాల పట్టణం నుండి మేడారం కు జాతరకు తరలి వెళ్లే భక్తులకు ఆల్ ఈజ్ వెల్ అన్ని సౌకర్యం కల్పించాం ఇంకా భక్తులకు కావలసిన సౌకర్యాలు అందిస్తాం.

కిట్స్‌లో ఘనంగా స్పీక్‌థాన్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో స్టూడెంట్ ట్రైబ్ అండ్ సెయిల్ ద్వారా స్పీక్‌థాన్ ఘనంగా నిర్వహించారు. కిట్స్ వరంగల్ క్యాంపస్ లో "స్టూడెంట్ ట్రైబ్ అండ్ సెయిల్ ద్వారా నిర్వహించబడిన "స్పీకథాన్" సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ "కిట్స్ వరంగల్ క్యాంపస్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ల్యాబ్ లో "స్పీకథాన్" ని విజయ వంతంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి వెల్లడి సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్, రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) "స్టూడెంట్ ట్రైబ్ అండ్ సెయిల్ ద్వారా "స్పీకథాన్" ని విజయ వంతంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకథాన్‌లో పాల్గొనేవారికి బహిరంగంగా మాట్లాడే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఆలోచనలను ప్రేక్షకుల ముందు ప్రభావవంతంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పెంపొందించే వేదికను అందించడమే స్పీకథాన్ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనవారు పబ్లిక్ స్పీకింగ్‌లో కథలు చెప్పడం, ఒప్పించడం, హాస్యం, మెరుగుదల వంటి వివిధ అంశాలను అభ్యసించ గల సహాయక, ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. డాక్టర్ కె.రాజానరేందర్ రెడ్డి, హెడ్ సి-ఐ2ఆర్ఇ, విద్యార్థి ప్రేక్షకులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు విద్యార్థులు ప్రేరణ పొందాలని, సరికొత్త సాంకేతిక ప్రాజెక్టులను కొనసాగించమని ప్రోత్సహించారు.



ఈ సందర్భంగా కిట్స్ వరంగల్, వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల, వాగ్దేవి ఫార్మసీ కళాశాల, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఎస్సార్ విశ్వవిద్యాలయం, ఏకశిలా జూనియర్ కళాశాల, మాస్టర్జీ డిగ్రీ, పీజీ కళాశాల, న్యూ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల, చైతన్య విశ్వవిద్యాలయం, కాకతీయ మెడికల్ కళాశాల, జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, కమలా ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, కాకతీయ విశ్వవిద్యాలయం, బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, విద్యార్థులు చురుకుగా పాల్గొని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడిలు, డీన్‌లు, సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ-హెడ్, ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకరా చారి, అధ్యాపక ఇన్‌ఛార్జ్‌లు ఐడియా ల్యాబ్ టెక్ కన్వీనర్ డాక్టర్ రాజు రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి సమన్వయకర్తలు, యు.శ్రీమయీ, ఎన్.రూపేష్ కుమార్, వి.తనుశ్రీ అధ్యాపకులు, సిబ్బంది మరియు 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగన్‌మోహన్‌రావు ఎన్నిక

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఎన్నికయ్యారు. ఉద్యోగ సంఘాల నిర్వహణలో సుదీర్ఘ అనుభవం ,ఉద్యోగుల సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగిన నాయకునిగా జగన్ మోహన్ రావు హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా జరిగిన టీజీవో రాష్ట్ర కమిటీ ఎన్నికలలో వరంగల్ జిల్లాకు చెందిన టీజీవో నాయకులు ఎన్నమనేని జగన్ మోహన్‌రావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ద్వారా నియమించబడిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్.రవి, ఆర్డీవో నల్గొండ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కమర్షియల్ టాక్స్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ బైలా ప్రకారంగా ఏడు పోస్టులకు ఎన్నికలు నిర్వహించగా అందులో ఉపాధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన జగన్ మోహన్ రావు ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లా కు గర్వకారణం అని సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రావు ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో అసోసియేషన్ కో-ఆర్డినేటర్ గా ఉన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని గెజిటెడ్ అధికారులు అందరూ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు , మాజీ వరంగల్ జిల్లా టీజీవో అధ్యక్షులు పుల్లూరి సుధాకర్ , టి ఎస్. పి ఎస్ సి మాజీ సభ్యులు కారం రవీందర్ రెడ్డి ,పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , కిరణ్ కుమార్ గౌడ్, కోలా రాజేష్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, మహబూబాబాద్ కార్యదర్శి రఫీ, జనగామ జిల్లా కార్యదర్శి కొర్నేలియాస్, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్, రాజేష్ కుమార్, ఆసనాల శ్రీనివాస్, సాయిరాజ్, ప్రభాకర్, నాగనారాయణ, ఈగ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, జిల్లాల కార్యవర్గసభ్యులు అభినందనలు తెలియజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్ఐ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

క్రీడలతో మానసికోల్లాసమని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్ అన్నారు. బీసీ సంక్షేమశాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ శిబిరాన్ని ఎస్ఐ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దఢంగా ఉండేందుకు ఆటలు ఆడాలన్నారు. త్వరలో రాబోయే పోలీస్ ఉద్యోగాల సాధనకు యువత సిద్ధం కావాలని సూచించారు. యువతకు ఎలాంటి సందేహాలు ఉన్న తనను సంప్రదిస్తే సాధ్యమైనంత మేర మెలకువలు నేర్పుతానన్నారు. ఉద్యోగానికి సంబంధించి స్టడీ మెటీరియల్, తో పాటు ఉన్నతాధికారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అంబాల శ్రీకాంత్, గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, లోకి నీ తిరుపతి, ఎస్కే జావీద్, లియాకథ్ అలి, శంషాద్దీన్, శ్రీనివాస్, సుధాకర్, జీవన్, రమేష్, తదితరులున్నారు.

బోర్ మోటార్‌కు మరమ్మతులు

నవతెలంగాణ-కాజీపేట

నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వస్కుల శంకర్ సొంత ఖర్చులతో కాజీపేట మండలం మడికొండ మెయిన్ రోడ్ లోగా స్మశానవాటికలో బుధవారం బోర్‌వెల్‌కు మరమ్మత్తులు చేయించి నీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, నాయకులు గుర్రం అమర్‌నాథ్, దువ్వ విజయ్ కుమార్, పల్లేపు అర్జున్, గడుసు రాజు, వస్కుల బాబు, పసునూరి శ్రీనివాస్, వేణు, సుమన్, గౌతం, రమేష్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్ ను రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ నాయకులు రహత్ పర్వీన్, మొహమ్మద్ ఖాజాపాషా బుధ వారం హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయం లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హన్మకొండ జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ మొహమ్మద్ జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ గా సయ్యద్ అజ్మతుల్లా ప్రభుత్వం నియమించింది. బుధవారం రోజున హైదరాబాద్ లోఆయన స్వగహంలో హనంకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువల కార్తీక్, టీమ్, వినాయ్, కుమార్, మార్తా, వరుణ్ బాబు, మీనాజ్, హుసన్, సయెద్, ఖలీద్‌లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

బేటీ బచావో బేటి పడావోపై అవగాహన




నవతెలంగాణ-కాజీపేట

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కాజీ పేట భవాని నగర్ అంగనవా డీ సెంటర్లో గర్భిణీ, బాలింత లు, తల్లులకు ఆడపిల్లల సంర క్షణ కోరకు బుధవారం అవగా హన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగని ద్దాం, చదవనిద్దాం అనే విషయాలను మహిళలకు వివరించడం జరిగింది, పిల్లల సంరక్షణ కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి అవసరమైతే తెలియజేయాలన్నారు, ఆడపిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ హబ్‌విల్ విభాగం మానస, ఏడబ్ల్యుటి వాసవి దేవి, ఏడబ్ల్యుహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటేనే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజు ఉపా ధ్యాయులుగా పనిచేసి పాఠశాల విధులను నిర్వర్తించారు. అనంతరం హెచ్ఎం విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడారు. పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉన్నత లక్ష్యాలతో చదువును కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత విద్యా విధానం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ప్రణాళికను రూపొందించుకొ ని లక్ష్య సాధన కోసం కష్టపడాలన్నారు. విద్యార్థులు పెద్దవారిని గౌరవించాలని, గురువుల పట్ల విదేయత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చకలం రాజేశ్వరరావు, మేకల హరిశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.